

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
శనివారం, 14 ఫిబ్రవరి 2026
పేజీలు 17



## ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో శివరాత్రి ప్రత్యేక పూజలు

ఆదివారం శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయా ఆలయాలు విద్యుత్ దీపాలంకరణలతో ప్రత్యేక శోభను సంతరించుకు న్నాయి. మహాశివరాత్రి సందర్భంగా ఆయా ఆలయాలు ప్రత్యేక పూజలతో పాటు శివనామస్మరణ తో మారుమోగనున్నాయి.

రాయదుర్గం, మేజర్ న్యూస్

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో ఎన్నో ప్రసిద్ధ శైవక్షేత్రాలున్నాయి.. పట్టణంలోని చారిత్రాత్మకమైన జంబుకేశ్వరాలయం, నగరేశ్వరాలయం, త్రయంబకేశ్వరాలయం. చంద్రమౌళేశ్వరాలయం, నీలకంఠేశ్వరాలయం, మార్కండేయస్వామి దేవాలయం, హటకేశ్వరాలయం, చెన్నకేశవ దేవాలయం, బసవేశ్వరాలయం, వీరభద్రేశ్వరాలయం తో పాటు మండలంలో మద్దానేశ్వర స్వామి ఆలయం, పశుపతినాథుని ఆలయం, కణేకల్లు మండలంలో శ్రీ చిక్కణేశ్వరాలయం, బొమ్మనహాళ్ మండలంలో సంగమేశ్వరాలయం, డి.హీరేహాళ్‌లో గవిశిద్దేశ్వరాలయం, గుమ్మగట్ట మండలంలో వీరభద్రస్వామి ఆలయం తదితర ఆలయాలు ఎంతో ప్రసిద్దమైన, చారిత్రాత్మకమైన దేవాలయాలు.


చదం గ్రామం వద్ద లింగాల బండపై వున్న పశుపతినాథుని ఆలయం

జంబుకేశ్వర స్వామి మూలవిరాట్

చారిత్రాత్మకమైన అరుదైన ఆలయాలు


ఆలయంలో ఏకరాతి శిలగా ప్రతిష్ఠింపబడిన పశుపతినాధుడు (చతుర్ముఖేశ్వరుడు)

02


### పారిశుధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్
08



### మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన
అనంతపురం మహిళా డీఎస్పీ
08


సామరస్యపూర్వక వాతావరణంలో
## ఉత్సవాలు జరుగుతాయి

- ప్రతి ఒక్కరూ శ్రీ కాటకోటేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొనండి
- ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు
- రేపటి నుంచి చిల్లావారిపల్లి కాటకోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి / తాడిమర్రి, మేజర్ న్యూస్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన చిల్లవారిపల్లి శ్రీ కాటకోటేశ్వరస్వామి బ్రహోత్స వాలు సామరస్య పూర్వక వాతావరణంలో జరుగుతాయని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి సమీపంలోని క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. ప్రతి ఏటా శివరాత్రి సందర్భంగా కాటకోటేశ్వరస్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

03

## లేపాక్షిలో నేటి నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో శివరాత్రి వైభవంగా నిర్వహిస్తాం..

వీరభద్ర ఆలయంలో నేటి నుండి మహాగణపతి సుదర్శన హోమం తో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని చైర్మన్ రామానందన్ తెలిపారు. సాయంత్రం ఐదు గంటల నుండి స్వామివారి గ్రామోత్సవం, రాత్రి 7:30 గంటలకు ధ్వజారోహణ , అంకురార్పణ పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 15న మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిది గంటలకు అభిషేకార్చనలు , 10 గంటలకు దీపోత్సవ కార్యక్రమం, రుద్ర హోమం నిర్వహిస్తామన్నారు. 11 గంటలకు వృషభ వాహనోత్సవం, 12 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, సాయంత్రం ఐదు గంటలకు నాలుగు యామ పూజలు ప్రారంభమవుతాయన్నారు.

లేపాక్షి మేజర్ న్యూస్

### విద్యుత్ కాంతులతో లేపాక్షి ఆలయం

లేపాక్షి గ్రామంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా లేపాక్షి ఆలయం విద్యుత్ కాంతులు ఏర్పాటు చేశారు. విద్యుత్ కాంతులు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుం టున్నాయి.




లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్



02

## నేటి నుంచి తిమ్మమాంబ ఉత్సవాలు

మూడు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు



కదిరి, మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రసి ద్ధిగాంచిన నంబులపూల కుంట మండలం గూటిబైలు గ్రామ పరిధి లోని తిమ్మమ్మ మర్రిమాను వద్ద మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని తిమ్మమాంబ ఆలయంలో నేటి నుంచి మూడు రోజులు పాటు శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవం గా జరగనున్నాయి. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తిమ్మమాంబ ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెం కటప్రసాద్ ఇప్పటికే పలు దఫాలు ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాలకు హాజరైన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలె త్తకుండా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు భారీగా ఏర్పాట్లు చేయడం జరిగింది. 14, 15 16వ తేదీలలో జరిగే శివరాత్రి ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పిలుపు నిచ్చా రు. 15వ తేదీ ఎమ్మెల్యే చొరవతో ఈశా ఫౌండేషన్ వారు కూడా పలు సాంస్కృ తిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## పేదలకు కనుమరుగవుతున్న ఆర్డిటి సంస్థ



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :** గత 50 సంవత్సరాలుగా వెనుకబడిన వర్గాలకు అన్ని విధాలుగా ఆదుకున్న ఆర్డిటి సంస్థ ఒక్కసారిగా కనుమరుగు అవుతుండడంతో వెనుకబడిన వర్గాల ప్రజలు అభివృద్ధి కుంటపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న పశువైద్యశాల



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పశు వైద్యశాల లోని సిబ్బంది, విధులకు సరిగ్గా హాజరు కాకపోవడం వలన ప్రజలు చికిత్సల నిమిత్తం జంతువులను హాస్పిటల్ కి తీసుకుపోయి, వెనక్కి వస్తున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు

**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భైరసముద్రం గ్రామంలో శుక్రవారం కళ్యాణదుర్గం ఎంపిపి మారుతమ్మ ఆంజనేయులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భైరసముద్రం గ్రామంలో సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

## రెవెన్యూ సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో రీ సర్వే జరుగుతున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కావట్లేదని, గైడ్లైన్స్ ప్రకారము రి సర్వే పనులు జరగట్లేదని రైతులు వాపోతున్నారు.

## త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు లేక స్కూల్ బయట ఖాళీ లేక నిరసన వ్యక్తం చేశారు.

## పల్లెల్లో లైట్లు వెలగని విద్యుత్ స్తంభాలు



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భైరసముద్రం గ్రామంలో సరిగ్గా విద్యుత్ స్తంభాలకు లైట్లు వెలగవని, రాత్రివేళల్లో రహదారిలోని అంధకారంలో ఉంటాయని ప్రజలు తెలియజేస్తున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దుర్గంధం వెదజల్లుతున్న రహదారులు



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అజ్జయ్య దొడ్డి గ్రామంలో రోడ్లన్నీ మురుగునీరుతో నిండి దుర్గంధం వేద జల్లుతున్నాయి. సంబంధిత అధికారులు పర్యవేక్షణ రూపం వల్ల ఇలా జరుగుతుందని గ్రామ ప్రజలు అంటున్నారు.

# రైల్వే ఏరియాల్లో గుర్తు తెలియని వ్యక్తులు..!

### భయాందోళనలకు గురౌతున్న కాలనీవాసులు

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ఇటీవల కాలంలో గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తుండటంతో రైల్వేకాలనీ వాసులు భయాందోళనలకు గురౌతున్నారు. గుంతకల్లు రైల్వే జంక్షన్ లోని రైల్వే ప్రాంతాలైన వివినగర్, ప్రభాత్ నగర్, హనుమాన్ నగర్, ట్విన్ లైన్, అరవింద్ నగర్, శాంతినగర్, లతోపాటు రైల్వే కుటుంబాలు అధికంగా నివసించే పోర్టర్స్ లైన్, విద్యానగర్, బెంచికొట్టాల, మొహిద్దీనాబాద్ తదితర ప్రాంతాలలో ఈమధ్య కాలంలో గుర్తుతెలియని వ్యక్తులు, వివిధ కారణాలు చెబుతూ క్వార్టర్స్ లలో చొరబడి దొరికినకాటికి దోచుకోపోతున్నట్లు కాలనీ వాసులు అంటున్నారు. ఇళ్ళల్లో, క్వార్టర్స్ లలో పురుషులు లేని సమయాల్లో తాము చెత్త



సేకరణ, అనాధశ్రాయాల, వృద్ధాశ్రమాల నిర్వహణకై విరాళాల సేకరణ, త్రాగునీరు అడగటం వంటి కారణాలు చెప్పడంతో మహిళలు ఇంట్లోకి వచ్చేలోపు తమ పని ముగించుకుని పరార్ అవుతున్నారన్న ఆరోపణలున్నాయి. కావున రైల్వే అధికారులు రైల్వే కాలనీలలో గస్తీని ముమ్మరం చేయాలని స్ధానికులు కోరుతున్నారు.

**పనిచేయని నిఘా నేత్రాలు:** ఇదిలావుండగా గతకొంతకాలంగా రైల్వే కాలనీలలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు (సిసి కెమెరాలు) పనిచేయడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు రైల్వే కాలనీలలో గట్టి భద్రత,గస్తీ ముమ్మరం చేయడంతో పాటు సిసి కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్ధానికులు కోరుతున్నారు.

## ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో "శివరాత్రి " ప్రత్యేక పూజలు

▸▸ మొదటి పేజీ తరువాయి

**దేశంలోనే తొలి పాదరసలింగం :** రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్ శ్రీరాజ విద్యాశ్రమంలో వెలిసిన పాదరస లింగం ఎంతో విశిష్టత సంతరించుకుంది. దేశంలోనే ప్రప్రథమంగా 1974లో అప్పటి ఆశ్రమ పీఠాధిపతి జీవన్ముక్తస్వాములు, జడసిద్దేశ్వర సరస్వతీ స్వాముల వారు రాయదుర్గంలో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం హరిద్వార్ లో ప్రతిష్ఠించిన పాదరస విగ్రహం దేశంలో రెండవదని ఆశ్రమ ప్రస్తుత పీఠాధిపతి తెలియజేస్తున్నారు. జీవన్ముక్తస్వామి రసవాదుల్ని పిలిపించి రెండు నెలలు అహర్నిశలు కృషి చేసి, రుద్ర, మంత్ర జపాలతో , ఏడు కిలోల పాదరసాన్ని మూలికాదులతో ఘనీభవింప చేసి లింగాకృతిగా మార్చారు. ఈ లింగం 14 సెంటీమీటర్ల ఎత్తు, 25 సెంటీమీటర్ల చుట్టుకొలత కలిగి ఉంది. పాణిపటాన్ని మాత్రం నల్లరాతితో కర్ణాటకలోని రాణిబెన్నూరులో తయారు చేయించి ప్రతిష్ఠించారు. శివరాత్రిని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయి.



రాజవిద్యాశ్రమంలో ప్రతిష్ఠించిన అద్భుత పాదరసలింగం

**చారిత్రాత్మక ఆలయం జంబుకేశ్వరాలయం :** పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటరమణస్వామి దేవాలయం పక్కనే జంబుకేశ్వరాలయం వుంది. ఓ వర్తకుడు వ్యాపారనిమిత్తం ఇటుగా వెళుతూ ఒకరోజు మజిలీ చేశాడట. తన అనుచరులు అక్కడున్న రాతికి మరో రెండు రాళ్లు ఏర్పాటు చేసి వంటలు చేశారని, ఆ తరువాత



పట్టణంలోని ప్రసిద్ధ జంబుకేశ్వరాలయం

వర్తకుడి కలలో నాపై నీ అనుచరులు వంట చేశారు ప్రాయశ్చిత్తంగా ఇక్కడ ఆలయం నిర్మించి, నన్ను ప్రతిష్ఠించాలని స్వయంగా జంబుకేశ్వరుడు కలలో చెప్పడంతో ఆలయ నిర్మితం జరిగిందని పూర్వీకుల ఉవాచ.

**ఎక్కడా లేని అరుదైన ఆలయం:** మండల పరిధిలోని చదంగొల్లలదొడ్డి గ్రామ సమీపంలో గుట్టపై ఉన్న శివాలయానికి లింగాలబండ అని పేరు. ప్రశాంతమైన లింగాల బండపై వెలిసిన పశుపతినాథుని ఆలయం దేశంలో మరెక్కడా లేదని జనశృతి. నేపాల్ తర్వాత మన దేశంలో ఇక్కడ మాత్రమే వెలిసిన లింగాన్ని పశుపతి నాథుడని, చతుర్ముఖేశ్వరుడని భక్తులు కొలుస్తారు. 18వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని నిర్మించారని చరిత్ర వెల్లడిస్తుంది. ఏకరాతి శిలతో శివలింగానికి నాలుగు వైపులా నంది విగ్రహాలుండడం ప్రత్యేకమైన విశిష్టత. మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం, సహస్రనామార్చన, బిల్వార్చన, పూర్ణాహుతి, మహామంగళారతి తదితర పూజలు నిర్వహిస్తారు. జాగరణ సందర్భంగా రాత్రిపూట భజనలు నిర్వహిస్తారు.

## లేపాక్షిలో నేటి నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం....

▸▸ మొదటి పేజీ తరువాయి

రాత్రి 7 గంటల నుండి తెల్లవారు అయిదు గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 16వ తేదీన ఉదయం 10 గంటలకు రథ సంప్రోక్షణ, 11 గంటలకు దవనోత్సవం, మధ్యాహ్నం ఒంటిగంటకు శివపార్వతుల బ్రహ్మరథోత్సవం ఉంటుందన్నారు. 17 వ తేదీన ఉదయం 10 గంటలకు సింహ వాహనం ఉత్సవం, 11 గంటలకు చండీ హోమం, 1.30 గంటలకు మహా పూర్ణోహుతి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం ఐదు గంటలకు పార్వేటి ఉత్సవం, రాత్రి పది గంటలకు ముత్యాల పల్లకి సేవ ఉంటుందన్నారు. 18వ తేదీన ఉదయం 8 గంటలకు వసంతోత్సవం అనంతరం ధ్వజ రోహణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి ఎనిమిది గంటల 30 నిమిషాలకు శయనోత్సవం కార్యక్రమాలతో శివరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్, ఈవో నరసింహామూర్తులు తెలిపారు. పార్టీలకతీతంగా రథోత్సవం రోజున మధ్యాహ్నం 12 గంటలకు ప్రతి ఒక్కరూ లేపాక్షి ఆలయం వద్దకు చేరుకొని ఆలయం వద్ద సత్కారాలు అందుకని దేవతమూర్తులను రథం పై అత్రోవించడానికి తీసుకువెళ్లామని తెలిపారు.

## పెన్నహోబిలం దేవస్థానం ధర్మకర్తల మండలి ఖరార్

### ధర్మకర్తల మండలి చైర్మన్ గా రేగాటి నాగరాజు ఎంపిక లాంచనమే



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం ధర్మకర్తల పాలక మండలిని ఖరారు చేస్తే శుక్రవారం దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ధర్మకర్తల మండలి సభ్యులుగా తెదేపా సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగాటి నాగరాజు, అమలదిన్నె చంద్రమౌళి, వి ధనుంజయ ఆచారి, వి చావలి బాయ్, బొల్లినేని పద్మాక్షి, మంగళ చిన్న నారాయణప్ప, బోయ ఎర్రమ్మ, దబ్బర మాధవి, కురుబ ఇందిరమ్మ, ఎం రామకృష్ణ, బి రాములమ్మను ఎంపిక చేస్తూ సంబంధిత ఉత్తర్వులు వెలువరించింది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు త్వరలోనే ధర్మకర్తల మండలి బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. బోయ సామాజిక వర్గానికి చెందిన తెదేపా నాయకులు రేగాటి నాగరాజు ధర్మకర్తల మండలి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టనున్నారు. కొత్తగా ఎంపికైన ధర్మకర్తల మండలి సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ రంగాపురంలో రంగమ్మ చెరువు వేలంపాట



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామం సమీపంలో ఉన్న రంగమ్మ చెరువు వేలంపాట గ్రామ సచివాలయం నందు అనంతపురం మత్స్య అభివృద్ధి అధికారి పెద్ద బాబు నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొనగా బహిరంగ వేలంపాట శుక్రవారం నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన రామాంజనేయులు 53వేల రూపాయలకు వేలం పాట పాడి చెరువును దక్కించుకున్నారు. వీఆర్వో శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి గీతమ్మ, మాజీ ఎంపీటీసీ శివ, తిప్పేస్వామి, మారెన్న, గ్రామ పెద్దలు సమక్షంలో పోలీసుల పర్యవేక్షణలో బహిరంగ వేలంపాట నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు.

## బెలుగుప్పలో సోమవారం నుండి ఆధార్ సెంటర్ పునఃప్రారంభం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించబడుతున్న ఆధార్ నమోదు సెంటర్, తహసిల్దార్ కార్యాలయం శిథిలావస్థలు చేరడంతో ఆధార్ నమోదు సెంటర్ ను పాత తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న యూనియన్ బ్యాంక్ పక్కన కొత్తగా ఆధార్ నమోదు సెంటర్ ను మండల రెవెన్యూ అధికారుల సహకారంతో సోమవారం నుండి పునః ప్రారంభిస్తున్నట్లు మీ సేవ నిర్వాహకులు జి గోవిందరాజులు తెలిపారు. కావున ఆధార్ నమోదు సంబంధించిన ప్రజలు సోమవారం నుంచి ఆధార్ నమోదు సెంటర్ అందుబాటులో ఉంటుందని. కావున మండల ప్రజలు ఆధార్ నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# సామరస్యపూర్వక వాతావరణంలో ఉత్సవాలు జరుగుతాయి




(మొదటి పేజీ తరువాయి)
నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఇక్కడ పూజల విషయంలో గత కొన్నేళ్లుగా వివాదం నెలకొంది. ఈ సారి అలాంటి వివాదాలు లేకుండా ముందస్తుగా అన్ని వర్గాల వారితో పరిటాల శ్రీరామ్ చొరవ తీసుకుని చర్చించారు. పోలీసుల సమక్షంలో ఒక సామరస్య పూర్వక వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించేందుకు అందరూ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను శ్రీరామ్ పరిశీలించారు. నిర్వాహకులతో మాట్లాడి ఎక్కడా భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలని సూచించారు. ఉత్సవాలు సాంప్రదాయం ప్రకారం జరుగుతాయని.. భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని శ్రీరామ్ కోరారు. ఈనెల 16న జరిగే గుగ్గిలములతో స్వామి వారి భక్తులు అగ్నిగుండ ప్రవేశం విశేషంగా ఉంటుందన్నారు..

# నమో.. గవి సిద్దేశ్వర




డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : దట్టమైన అడవి ప్రాంతంలో కొండల లో వెలిసిన ఆ ఆలయం పేరే.... గవి సిద్దేశ్వర ఆలయం....హీరేహాళ్ మండలంలోని హెచ్ సిద్దాపురం గ్రామానికి సమీపంలో కలదు.. మహాశివరాత్రి వేడుకలకు ఆయనకు ఘనంగా ఏర్పాట్లు చేశారు... ఈ ఆలయంలో ప్రత్యేకతగా 108 శివలింగాలతో పాటు గంగమ్మ కోనేరుతో పాటు గవి సిద్దేశ్వరుడు భక్తులకు దర్శమిస్తాడు.. ఆలయానికి మంగళవారము, ఆదివారం ప్రత్యేకతగా చాటు తుంది.. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు మహాశివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా ఏర్పాట్లు పూర్తి చేసారు.. ఆలయానికి విద్యుత్ దీపా అలంకరణతో దీప కాంతులతో గవి సిద్దేశ్వర ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ పర్యవేక్షణలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలంలో ఉన్న శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు హుండీలలో భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలను జిల్లా దేవాదాయ శాఖ అధికారి గంజి మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణలో శుక్రవారం హుండీలను లెక్కింపు చేశారు. ఈ లెక్కింపులో రు 4,68,115-00 నాలుగు లక్షల అంవై ఎనిమిది వేల నూట పద హై దు రూపాయలు 7నెలలకు గాను వచ్చినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఈవో రమేష్ బాబు తెలిపారు . ఈ కార్యక్రమంలో భవాని సేవా సమితి అనంతపురం , అర్చకులు మహేష్ స్వామి, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది సాయినాథ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వద్దు...సీడీపీఓ చల్లా లలిత



**యల్లనూరు,మేజర్ న్యూస్ :** బాల్య వివాహ ముక్త్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శింగనమల ప్రాజెక్ట్ పరిధిలో శింగనమల మండలంలోని శింగనమల,చిన్న జలాలపురం మరియు గార్లదిన్నె మండలంలోని గార్లదిన్నె, పెనకచెర్ల గ్రామాలలో బాల్య వివాహ విముక్తి రథం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు సీడీపీఓ చల్లా లలిత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం వివరాలను ప్రచారం చేయాల్సిన బాధ్యత మనందరిపైన వుందని తెలియజేశారు. బాల్య వివాహాలు జరకుండా చూసేలాగా ప్రతి పౌరుడు బాధ్యత వహించేలా ప్రతిజ్ఞ చేయించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పలువురు మహిళలు పాల్గొనడం జరిగింది.

## కుష్టు వ్యాధిగ్రస్తులకు అవగాహన కార్యక్రమం



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గొట్కూరు పంచాయితీ. లెపర్సీ కాలనీ యందు కుష్టి వ్యాధిగ్రస్తులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జరిగింది డి ఎల్ ఏ టి ఓ డిస్ట్రిక్ట్ సెప్రింగ్, అండ్స్, టీబీ ఆఫీసర్ డాక్టర్. జయలక్ష్మి ఈ కార్యక్రమాని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి సం. గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు. కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాలలో భాగంగా చివరి రోజు లెప్రసి కాలనీ లో నిర్వహించడం జరిగింది. ఇందుంగ భాగంగా 30 మంది డయాబెటిస్ కుష్టువ్యాధి గ్రస్తులకు చెప్పులు పంపినీ చేశారు. కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం ప్రతిజ్ఞ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఎస్ వి థియేటర్ యాజమాన్యం భాస్కర్ రెడ్డి స్వచ్ఛమైన. సంతృప్తి కరమైన ఆహారాన్ని లేపరిసి వ్యాధి గ్రస్తులకు అందించారు. వారికి అవసరమైన మందులు, బ్యాండేజ్, ఆయింట్మెంట్ లూ మెడికల్ ఆఫీసర్ చంద్ర కళ అందచేసారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ ఉష రాణి, పి ఎం టి. నాగన్న, రాముడు, శివశంకర్, దేవప్రసాద్, దాస్, యశోద,చంద్రకళ, ఆశవర్కర్స్ పాల్గొన్నారు.





## అవగాహనతోనే మహిళలపై హింసకు చెక్

**మహిళా సంరక్షణ అధికారిణి షేక్ రజయా బేగం**

**ప్రభుత్వం ఫిర్యాదు పెట్టెల ఏర్పాటు చేస్తుందని వెల్లడి**

పెద్దపప్పూరు,మేజర్ న్యూస్: సమాజం పట్ల పూర్తిస్థాయి అవగాహనతోనే మహిళలపై జరుగుతున్న హింసకు చెక్కు పెట్టవచ్చునని స్వర్ణ గ్రామ మహిళ సంరక్షణ అధికారిని షేక్ రజియా బేగం స్పష్టం చేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని కల్లూరు-3 స్వర్ణ గ్రామ పరిధిలో " మహిళల హింస-జీరో టాలరెన్స్" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, స్థానిక మహిళ గ్రామ సంఘాలకు చెందిన మహిళలతో కల్లూరులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో మానవహారంగా నిలబడి మహిళా హింస వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం షేక్ రజియా బేగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల పట్ల జరుగుతున్న హింసను నిరోధించ డానికి అనేక కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తుందని చెప్పారు. త్వరలో అంగనవాడి కేంద్రాలలో ప్రభుత్వం ఫిర్యాదు పెట్టెలను ఏర్పాటు చేస్తుందని, మహిళలందరూ తమ సమస్యలకు మద్దతుగా ఫిర్యాదు విభాగాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో ఫిర్యాదు చేసిన మహిళా సమస్యలను ప్రతివారం తమ ఉన్నతాధికారుల నేతృత్వంలో వారి సలహాలు, సూచనల మేరకు పరిష్కార మార్గాలను సూచించడం జరుగుతుందన్నారు. సమాజంలో బాల్యవివాహాలు గృహహింస తదితర మహిళ సమస్యల పట్ల మౌనవహించడం ప్రమాదకరమని ఆమె పేర్కొ న్నారు. వివిధ రకాల హింసలకు గురి అవుతున్న మహిళలను ఎప్పటికప్పుడు పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం హెల్ప్ లైన్ లను ఏర్పాటు చేసిందన్నారు. 100 ,112, 181,1098 తదితర హెల్ప్ లైన్ లను సంప్రదించి మహిళలు తమ సమస్యలను పరిష్కారం మార్గాలను ఉన్నతాధికారుల నుంచి పొందాలన్నారు. అదేవిధంగా శక్తి యాప్ ను సెల్ఫోన్ వినియోగించే ప్రతి ఒక్క మహిళ డౌన్లోడ్ చేసుకుని సమాజంలో తాము ఎదుర్కొంటున్న హింస తదితర సమస్యలను ఏ విధంగా నమోదు చేసుకోవాలో ఈ సందర్భంగా వివరించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లు మహేశ్వర్ రెడ్డి, దీపక్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్ కుమార్, మహిళా ఉద్యోగినీలు హదస లతో పాటు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కల్లూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికల పర్యవేక్షణ



గుంతకల్ అర్బన్ మేజర్ న్యూస్ : గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ నందు ఆవరణంలో ఉన్న స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలు గుంతకల్ బార్ అసోసియేషన్ నందు జరుగుతున్న సందర్భంగా సీనియర్ న్యాయవాదులు శుక్రవారం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బివిఎస్. కృష్ణారెడ్డి, బార్అసోసియేషన్ అధ్యక్షుడు జయరాం, సీనియర్ న్యాయవాదులు గాది లింగప్ప, బిజివిస్ బాబు, లక్ష్మీపతి, లక్కన్న, రవిశంకర్, సి వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, నాగశేషు భాస్కర్ గౌడ్, ఈడురువలి, గోపాల్ కృష్ణ, ఆర్ బడే సాబ్, మద్దికేర వెంకటేశ్వర్లు,తదతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతోత్సవాలు ప్రారంభం



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని చెర్లోపల్లి గ్రామ సమీపంలో గల సంత్ సేవాలాల్ మహరాజ్ 287 జయంతోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ట్రస్టు అధ్యక్షుడు జగన్నాథ్ రావు, రవీంద్రనాయక్ ఉపాధ్యక్షులు కేశవ్ నాయక్ అధ్వర్యంలో మాతా జగదాంబ ఆలయంలో ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్ వేకువ జామున సుప్రభాతం పంచామృతాభిషేకం మహా మంగళహారతితో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం సేవాలాల్ మహరాజ్ జీవిత చరిత్ర గురించి ఆయా బాషాలో వ్రాసిన పుస్తకను ఆవిష్కరించారు. అదేవిధంగా సేవాలాల్ జయంతోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పరిశీలించారు. అంతేకాకుండా భక్తుల సౌకర్యార్థం దర్శనంకు గుత్తి సిఐ రామారావు బారి గేట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కందేపల్లి హగరిలో తోడేస్తున్న ఇసుక... పట్టించుకోని అధికారులు



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం కందేపల్లి గ్రామ సమీపంలో ఉన్న హగరివేదవతి నదిలో ఇసుక అక్రమంగా త్రవ్వేస్తున్నారు. తవ్వుకొని అక్రమ రవాణా జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇసుకను త్రవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ ద్వారా పట్టణాలకు తరలిస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు అడగంటి పోతున్నాయి. పట్టపగలే ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్న సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇదిలా ఉండగా బల్లనగుడ్డం సమీపంలో హగరివేదవతి నదిలో తవ్వేస్తున్నారు. కలవల్లి క్రాస్ వద్ద రోజు ఐదారు ట్రాక్టర్లతో ఇసుక అక్రమంగా రవాణా సాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## స్పర్శ కార్యక్రమంపై అవగాహన



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బొమ్మనహాల్ గ్రామంలో స్పర్శ్ కార్యక్రమంపై అవగాహనను డా చల్ల శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి స్పర్శ్ కార్యక్రమము నిర్వహించారు. కలెక్టరు సందేశాన్ని రమేష్ గ్రామ వార్డు పెద్ద తో చదివించారు, సర్పంచ్ సందేశాన్ని శాంతమ్మ లతో చదివించారు, స్పర్శ్ ప్రతిజ్ఞను పలికించారు. అలాగే పొగాకు రహిత సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో ప్రతిజ్ఞను ఏఎన్ఎం భాగ్యశ్రీ తో పలికించారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్ ఈశ్వరయ్య, హెల్త్ సూపర్వైజర్ రుక్మిణి, మలేరియా అధికారి భీమా ఏఎన్ఎం రమాదేవి ఆశ కార్యకర్తలు రంగవేని, మధు లత, శివ గంగమ్మ పాల్గొన్నారు.

## సింహ వాహనం పై దర్శనమిచ్చిన శ్రీ బుగ్గరామలింగేశ్వరస్వామి..!



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా 4వ రోజు శుక్రవారం శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి, శ్రీ పార్వతి దేవి అమ్మవార్లకు అర్చకులు తెల్లవారుజాము నుంచి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ చైర్మన్ చంద్రమోహన్ నాయుడు, ఈవో రామాంజనేయులు, కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.

## సంతోషాన్ని వ్యక్తం చేసిన 108 సిబ్బంది




పుట్లూరు,మేజర్ న్యూస్ : ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈయంటి మరియు పైలెట్ లకు కూటమి ప్రభుత్వం 2వేలు పెంచడం సంతోషకరమని సిబ్బంది నారాయణస్వామి,శివ,కేశవా తెలియజేశారు.దీంతో 108 సిబ్బంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ప్రత్యేక కృతజతలు తెలియజేశా రు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ 108 సర్వీస్ లో ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్ 138 సిఐటియు అనుబంధ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో థ్యాంక్యూ సీఎం సార్ ,థ్యాంక్యూ భవ్య హెల్త్ సర్వీస్ అని తెలియజేశారు.విధి నిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామని సిబ్బంది తెలిపారు.

## శివాలయం వద్ద గోకుల్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీ భవాని శంకరుల దేవాలయం వద్ద ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం కింద రెండు లక్షల రూపాయల నిధులతో మంజూరైన గోకుల్ షెడ్ నిర్మాణానికి అధికారులు శివాలయం వద్ద భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భాగ్యలక్ష్మి, ఈసీ దామోదర్,పంచాయితీ సెక్రెటరీ తిప్పేస్వామి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు మరియు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ యం.ఆదినారాయణ,ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ,టిడిపి సీనియర్ నాయకులు చాకలి వెంకటేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు బోయ వీరాంజనే యులు, సిఎం మునేంద్ర, రాజబాబు, ముంతా వెంకటేష్,డీలర్లు బండి వెంకట నారాయణ, మసూద్ వలి, కాయల సురేష్ యాదవ్,మహేష్, జడేజా, శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి పర్వదిన ఏర్పాట్లను పరిశీలించిన రాయదుర్గం గ్రామీణ సిఐ కే. వెంకటరమణ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదిన వేడుకలలో భాగంగా ఏర్పాట్లు పనులను పరిశీలించిన రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ.. మండలంలోని గవి సిద్దేశ్వర ఆలయంలో శుక్రవారం సీఐ వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, బొమ్మనహాల్ ఎస్సై నబి రసూల్ తో కలసి ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు... ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు కావడంతో భక్తులు కర్ణాటక, ఆంధ్ర నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆలయ కమిటీ సభ్యులను సీఐ వెంకటరమణ ఆదేశించారు.

# చదువుల తల్లీ .... కరుణించవమ్మా...






### సరస్వతి పూజలో ఇంటర్ ద్వితీయ విద్యార్థులు
### వీడ్కోలు పలికిన ప్రథమ ఇంటర్ విద్యార్థులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: చదువుల తల్లి ... సరస్వతీ కరుణించవమ్మా.. అంటూ ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఆ శారదా దేవిని ముకుళిత హస్తాలతో వేడుకున్నారు. త్వరలో ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభం కానుండడంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు భక్తి శ్రద్ధలతో " సరస్వతీ పూజ" చేశారు. పూజాది కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ముగిసిన తరువాత ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరీక్షల ముందు విద్యార్థులు ఇలాంటి పూజా కార్యక్రమాలు చేయడం వల్ల మానసికోల్లాసం తో పాటు మానసిక ధైర్యం కలుగుతుందని తెలిపారు. అయితే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత చెందాలంటే ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. తద్వారా మీ భవిష్యత్తుకు నాంది పలకాలని అదేవిధంగా నీట్ కు సంసిద్ధమై ర్యాంకులు సాధించి, ఉన్నత చదువులకు బాటలు వేసుకోవాలని ఆమె సూచించారు. తదనంతరం జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు "ఆల్ ద బెస్ట్ అక్కా" అంటూ ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలియజేయగా, అధ్యాపకులు విద్యార్థులకు ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరేష్ , శ్రీనివాసు లు, వెంకటేశులు, నజీర్, రూపావతి, రాణి, ఆరుణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.60లక్షలతో సీసీ రోడ్, డ్రైనేజీ పనులు పూర్తి
### పరిశీలించిన అధికారులు నాయకులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో చిట్టి అయ్యవారు ఇంటి నుండి వినాయక నగర్, ఎస్సీ కాలనీ, చాకలి వీధి నుండి రామేశ్వరం దేవాలయం వరకు సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను శుక్రవారంతో పూర్తి చేశారు. ఈ పనులను ఈవో ఆర్డి గోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హర్షవర్ధన్ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, పంచాయతీ కార్యదర్శి మంజు, మల్లికార్జున, ఎంపీటీసీ ఈశ్వరప్ప డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ రహదారి (రోడ్డు) గ్రామంలోని ఊరు మధ్యలో ఉండడంతో గత8 సం"గా రోడ్డు బాగా లేక రోడ్డు మొత్తం మురిగినీరు నిండి ఉండడంతో వాహన దారులు, నడుచుకుంటూ వెళ్లేవారు చాలా ఇబ్బందులు పడేవారు. అంతేకాక శ్రీ రామేశ్వరాలయం, మారెమ్మ దేవాలయాలు, ఉండడంతో భక్తులు దేవాలయ దర్శనానికి రావడానికి సీసీ రోడ్డుపై పారుతున్న మురికి నీటిని తొక్కుకుంటూ, దాటుకుంటూ రావాల్సి పరిస్థితి ఉండేదని, ఈ సమస్యను టిడిపి పార్టీ జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, గ్రామ నాయకులు



మంత్రి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శీనన్నతో సమస్యను తెలిపి, మంత్రి సోదరులు చొరవతో దాదాపు 60 లక్షల రూపాయలు సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించుకుని, సీసీ రోడ్డు డ్రైనేజీలు పూర్తి చేయడం జరిగిందని టిడిపి నాయకులు తెలిపారు. కాంట్రాక్టర్ అంజి నిర్మాణ పనులు నాణ్యతతో, త్వరగా చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలు సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు చేయించినందుకు పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ అంజి, తిప్పేస్వామి, శ్రీరాములు, బైనే నారాయణస్వామి, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## బకాయి పన్నులు వందశాతం వసూలు చేయాలి..
### మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురము నగరపాలక సంస్థ కమిషనర్ యం.జస్వంత రావు కొత్త మీటింగ్ హాల్‌లో ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, వార్డు ఆమీనిటీస్ సెక్రటరీలు, ట్యాప్ ఇన్స్పెక్టర్లు, ఫిట్టర్ అందరితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా ఆస్తి పన్ను ఇంటి పన్ను నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను వసూళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పన్నుల వసూళ్లను వేగవంతం చేయడం, బకాయిలు ఉన్న వారికి రెడ్ నోటీసులు జారీ చేయడం, నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంపొందించే దుకు స్పెషల్ డ్రైవ్ లు చేపట్టాలని సూచించారు. అనంతపురం నగర ప్రజలందరూ తమ ఇంటి పన్ను నీటి పన్ను, ఖాళీ స్థలం పన్నులను సకాలంలో చెల్లించి అనంతపురం నగరం అభివృద్ధికి సహకరించాలని నగర కమిషనర్ విజ్ఞప్తి చేశారు. నగరపాలక సంస్థలోని ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, వార్డు అమ్యూనిటీ సెక్రటరీలు, ట్యాప్ ఇన్స్పెక్టర్లు, ఫిట్టర్లు అందరూ కలిసి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంకి 2025-26 ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను వసూళ్లను వంద శాతం వసూలు చేయాలని నగర కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా ఎక్కువ కాలం పన్నులు బకాయిలు ఉన్న వాటిని గుర్తించి పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశానికి ఎస్ ఈ రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు షాకీర్ హుస్సేన్, చంద్రశేఖర్, రెవెన్యూ అధికారులు లక్ష్మీదేవి సుజాత, చంద్రశేఖర్, రఘునాథ్ రెడ్డి, కుల్లాయప్ప, పెద్దక్క అందరు డి ఈ , ఏ.ఈ లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాడికి మేజర్ న్యూస్: తాడిపత్రి మండలం పరిసర ప్రాంతాల్లో నేడు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగునట్లు ఏఈ వీరాంజనేయులు రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. తేరన్నపల్లి వద్ద ఉన్న 220కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా ఉ.9గం నుండి మ.2 గం వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలిపారు. కావున పట్టణ, గ్రామీణ పరిసర ప్రాంత ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## శిథిలావస్థకు చేరుకున్న పోలీస్ స్టేషన్ భవనాల పరిశీలన



యాడికి మేజర్ న్యూస్ : నార్పల మండల పరిధిలోని స్థానిక పాత పోలీస్ స్టేషన్, పోలీస్ క్వార్టర్స్ ని డ్రోన్ కెమెరా ద్వారా చిత్రాలను చిత్రీకరించి శిథిలావస్థకు చేరుకున్నదని ఉన్నతాధికారులకు ఎస్సై సాగర్ తెలియజేశారు. ఈ భవనాలను అనంతపురం జిల్లా ప్రత్యేక పోలీస్ బృందం ఎస్సై సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. శిథిలావస్థకు చేరుకున్న వాటిని తొలగించి, నూతన భవనాలు ఏర్పాటు చేయడానికి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ స్వామి దేవాలయంలో ఏకాదశి వేడుకలు

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామంలో వెలిసిన పాండురంగ స్వామి దేవాలయంలో శుక్రవారం ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. పాండురంగ స్వామిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకాలు చేయించుకొని మొక్కుబడును తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# సిఎస్ వీడియో కాన్ఫ రెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సచివా లయంలోని సిఎస్ కాన్ఫరెన్స్హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో క్రింది అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల సన్నద్ధత, పరీక్షా కేంద్రాల ఏర్పాటు, ప్రశ్నాపత్రాల భద్రత, పోలీస్ బందోబస్తు, తాగు నీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆదేశించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సానుకూల ప్రజా అవగాహన కార్యక్రమాలు, ఏజెంట్ స్పేస్‌లో డాక్యుమెంట్ అప్‌లోడ్, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపు, శాఖల వారీగా సమా చారాన్ని సమయాను కూలంగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆర్ అండ్బి శాఖ అంశాలు, కోర్టు భవనాల నిర్మాణ స్థలాల ఎంపిక, కొత్తగా ఏర్పడిన జిల్లా ల్లో స్థల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చిం చారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీసంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర అభ్యాసకులకు స్టడీ మెటీ రియల్ అందజేత

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మహిళ మండల సమాఖ్య కార్యాలయం నందు అక్ష రాంధ్ర అభ్యాసుల కోసం పెన్సిళ్లు, స్టడీ పుస్తకాలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ పద్మనాభరెడ్డి, ఏపీఎం సూర్యనారాయణ చేతుల మీదుగా అభ్యాసకులకు స్టడీ మెటీరియల్ ను అందజేయడం జరి గింది. ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య మహిళ ప్రతినిధులు శైలజ, ఈశ్వరమ్మ, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్, సీసీలు, యానిమేటర్లు, అక్షరాంధ్ర వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడీ భవనాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయండి : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల,మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు పునః ప్రారంభించడానికి కొత్త భవనాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సభ దృష్టికి తీసుకరావడం జరిగింది.రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో అంగన్వాడీ స్కూళ్ల గురించి జరిగిన చర్చలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ 2014-2019 మధ్య కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా 6వేల అంగన్వాడీ కేంద్రాల భవనాలు నిర్మించడం జరిగిందన్నారు.



అయితే గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యం వల్ల కొత్తవి కట్టలేదని, అద్దె భవనాల్లో ఉన్న అంగన్వాడీలకు కిరాయిలు చెల్లించలేదని తెలిపారు. కనీసం చిన్న మరమ్మతు పనులు చేపట్టలేదని, నాడు-నేడు పనులని చెప్పి, నిర్మాణాలు పూర్తి చేయకుండా నాయకుల జేబులు నింపుకొని, అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన అంగన్వాడీలకు గత వైసిపి హాయంలో ప్రభుత్వ పథకాలను తీసివేశారని, అంగన్వాడీలకు జీతాలు కూడా పెంచకుండా ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. శింగనమల నియోజకవర్గ పరిధిలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు 22 అంగన్వాడీ కేంద్ర భవనాలు అసంపూర్తిగా నిలిపివేశారని, వసతులు లేని భవనాల్లో ఉన్న అంగన్వాడీ లను ఎప్పుడూ ఖాళీ చేయమంటారో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడీ భవనాల పనులు పునఃప్రారంభించేందుకు,కొత్త అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ కోరారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ చొరవతో అంగన్వాడీ ని ఫ్రీ స్కూలుగా తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అన్ని స్కూళ్ళలో మౌలిక సదుపాయాల పనులు శరవేగంగా జరుగుతున్నాయని, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలను పూర్తి చేసి అభివృద్ధి చేయాలని సభాపతి ద్వారా సంబంధిత శాఖ మంత్రికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విన్నవించారు.

# భూముల రీ సర్వే పై గ్రామసభలు



**అగళి మేజర్ న్యూస్ :** మండలంలోని పి.బ్యాడిగెర హెచ్.డి.హళ్లి గ్రామంలో భూముల రీ సర్వే పైన తహసిల్దార్ సుబ్బారావు గ్రామ రెవెన్యూ అధికారులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్,గ్రామ సర్వేయర్ల సమక్షంలో శుక్రవారం ఆయా గ్రామ ప్రజలకు సర్వే పై అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ భూమిపైన సాగు చేస్తున్న రైతులందరూ కూడా భూమిపైన సర్వేకు వచ్చే సమయంలో వారికి హక్కు ఉన్న పత్రాలు, సాగు అనుభవం ఉన్న వాటి ధృవీకరణ పత్రాలను సర్వే అధికారులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అదే విధంగా భూమి సాగులో ఉండి సదరు భూమిపై ఇంతవరకు ఎటువంటి హక్కు పొందకుండా ఉండే రైతులు ఎవరైనా ఉంటే అట్టివారు సదరు భూమికి సంబంధించిన ఆధారాలు సమర్పిస్తే భూమిపైన హక్కు కల్పించే అవకాశం ఉంటుందని తాసిల్దార్ తెలిపారు. సోమవారం నుంచి పి. బ్యా డిగె ర, హెచ్. డి.హళ్లి పంచాయితీలోని భూములపై సర్వేయర్లు రీసర్వే పనులు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఒక్కో పంచాయతీని 45 రోజుల్లోగా రీ సర్వే చేసి వారికి కొత్త పాసు పుస్తకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మంగళవారం మధుడి, నరసాంభూది గ్రామంలో గ్రామ సభలను నిర్వహించి సర్వే ప్రారంభించడం జరుగుతుందన్నారు. కావున రైతులకు ఏవైనా భూ సమస్యలు ఉన్నవారు గ్రామ సభలో పరిష్కరించుకోవాలని తాసిల్దార్ తెలిపారు. కావున తొలి వి డత క్రింద పి.బ్యాడి గె ర,హెచ్. డి.హళ్ళి, మధుడి, నరసాంబుది నాలుగు పంచాయితీలకు చెందిన రైతులు ఈ గొప్ప అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్బారావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు, జడ్పిటిసి ఉమేష్, సర్పంచ్ నరసమ్మ మధు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం



**శింగనమల,మేజర్ న్యూస్ :** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తరిమెల వైద్య అధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు.ఈనెల 17వ తేదీన మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు, ప్రయివేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆ రోజు పాఠశాలలకు విద్యార్థులు అందరు వచ్చి మాత్రలు వేయించుకోవాలని రాని వారికి 24న మాప్ అప్ డే రోజున అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు నరసింహరాజు ,శివప్రసాద్ ,ఎపీఓ భాగ్యలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది,ఉపాధిహామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల సందర్భంగా నాన్ వెజ్ దుకాణాలు బంద్ చేయాలి

**లేపాక్షి మేజర్ న్యూస్:** శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 14 నుండి 18 వరకు నాన్ వెజ్ దుకాణాలు బంద్ చేయాలని పంచాయతీ కార్యదర్శి నాగరాజు వెల్లడించారు. ఈ సందర్భంగా లేపాక్షి పంచాయతీ పరిధిలో ఎక్కడ కూడా నాన్ వెజ్ విక్రయాలు జరపకూడదన్నారు. గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ నిర్ణయించడమైనదని తెలిపారు. కావున గ్రామ ప్రజలందరూ వ్యాపారస్తులు సహకరించాలన్నారు.అలా ఎవరైనా విక్రయాలు జరిపితే వారికి జరిమానా విధిస్తామని శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

# లక్ష మందిలో ఒకరికి వచ్చే అరుదైన క్యాన్సర్‌కు సిమ్స్ లో శస్త్ర చికిత్స విజయవంతం...

## అనల్ కెనాల్ మాలి గ్నెంట్ మెలనోమా సిమ్స్ లో విజయవంతం



**అనంతపురం, మేజర్ న్యూస్:** సాధారణంగా లక్ష మందిలో ఒకరికి వచ్చే అరుదైన అనల్ కెనాల్ మాలి గ్నెంట్ మెలనోమా క్యాన్సర్ కు అనంతపురం సిమ్స్ ఆసుపత్రిలో ని సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ మహమ్మద్ షాహిద్ ,క్రిటికల్ కేర్ వైద్య బృందం డాక్టర్ ఏ .సంజనా డాక్టర్ విజయ్ ,డాక్టర్ అరుణ్ ,విజయవంతంగా నిర్వహించారు. సిమ్స్ యాజమాన్యం అందించిన వివరాల మేరకు కదిరి పట్టణానికి చెందిన 60 సంవత్సరాల నీలమ్మ గత నెల రోజులుగా మలబద్ధకం ద్వారా రక్తస్రావంతో బాధపడుతుండేవారు. మూల వ్యాధి అని ఆలోచించి గతంలో చికిత్స చేయించుకున్నారు. అయినప్పటికీ పూరిషానాళం ద్వారా రక్తస్రావం తీవ్రం కావడంతో ఆమె తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ విషయమై అనంతపురంలోని బళ్లారి రోడ్ లోని రాచానపల్లె వద్ద ఉన్న సిమ్స్ ఆసుపత్రికి వచ్చి సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ మహమ్మద్ షాహిద్ ను సంప్రదించారు. ావతీవమ్ఖ్రీ పరీక్ష, అలానే కొలనో స్కోపీ పరీక్ష ద్వారా అనల్ కెనాల్ మాలి గ్నెంట్ మెలనోమా ఉన్నట్లు తేలింది. క్యాన్సర్ ఉండడం వల్ల శస్త్రచికిత్స చేస్తే ఫలితాలు గణనీయంగా మెరుగుపడవచ్చునని ఈ రకమైన శాస్త్ర చికిత్సలకు మంచి గ్యాస్ట్రో సర్జరీ విభాగం మాత్రమే కాకుండా ఈ సర్శ్లిష్ట శాస్త్ర చికిత్స సమయంలో నిర్వహించడానికి చాలా మంచి క్రిటికల్ కేర్ బృందం ఉన్న ఏకైక ఆసుపత్రి సిమ్స్ లొ ఉన్నారని వైద్యులు రోగి నీలమ్మకు వివరించగా శస్త్ర చికిత్సకు ఆమె ఒప్పుకున్నారు. అనల్ కెనాల్ క్యాన్సర్ ఉండడం వల్ల శాశ్వత కొలో స్టమితో ( శాశ్వత కొలోస్టోమీ ) పూర్తి రెక్టం అలాగే అనల్ కెనాల్ ను తొలగించడానికి శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు చెప్పారు .చికిత్స చేయకుండా వదిలేస్తే అడ్డంకులు మరింత పెరిగి ప్రాణాంతక సమస్యలకు దారితీస్తాయి అని చెప్పారు. అందువల్ల పెద్ద ప్రేగుల లోని క్యాన్సర్ విభాగాన్ని తొలగించడానికి వైద్యులు అబ్డోమినో పెరీనీల్ రిసెక్షన్ ( ాా= ) సర్జరీ అనే శాస్త్ర చికిత్స చేశారు. పేగులోని మిగిలిన భాగాన్ని శాశ్వత కొలోస్టమిగా ( కోలోస్టోమీ ) బయటకు తీసుకొచ్చామని డాక్టర్ షాహిద్ చెప్పారు.శాస్త్ర చికిత్స అనంతరం వైద్యులు రోగికి రెండు రోజుల తర్వాత ఆహారం తీసుకోవడం ప్రారంభించారు. 10 రోజులు లో డిశ్చార్జ్ చేసారు అని డాక్టర్ షాహిద్ చెప్పరు. యునైటెడ్ స్టేట్స్ నేషనల్ క్యాన్సర్ డేటాబేస్ ప్రకారం మాలి గ్నెంట్ మెలనోమా ఎక్కువగా కనిపించే ప్రదేశం చర్మం , కన్ను రెండవ స్థానంలో , పెద్ద పేగు మూడో స్థానంలో ఉంది . అనల్ కెనాల్ మెలనోమా అన్ని కొలెరెటల్ క్యాన్సర్లలో 0.5% మరియు అన్ని ఆసన కాలువ క్యాన్సర్లలో 1% ఉంటుంది అని డాక్టర్ షాహిద్ తెలియజేశారు. సకాలంలో శస్త్ర చికిత్స చేయడం ద్వారా ముఖ్యంగా ప్రభావితమైన అన్ని సోషరస కనుకులను తొలగించినప్పుడు ఫలితాలను గణనీయంగా మెరుగు పడవచ్చునని డాక్టర్ షాహిద్ పేర్కొన్నారు. ఈ రకమైన సంక్లిష్ట శస్త్ర చికిత్స విజయవంతం కావడం అయింది. మొదటి రివ్యూ కి సంతోషంగా వచ్చినప్పుడు నీలమ్మకు ఆసుపత్రి యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.అశ్వత్ రెడ్డి డాక్టర్ జి .స్వరూప్ రెడ్డి సమగ్ర సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియ చేశారు. క్యాన్సర్ రోగులకు శాస్త్ర చికిత్సలు అందించే సిమ్స్ ఆసుపత్రిని అనంతపురం పట్టణంలోఅందుబాటులోకి తీసుకురావడం ఎంతో నైపుణ్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య పొంచి ఉంది.. పరిష్కరించండి

**అసెంబ్లీలో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే పరిటాల సునీత..**
**జీరో అవర్ లో నీటి సమస్యపై మాట్లాడిన ఎమ్మెల్యే సునీత..**
**పీఏబిఆర్ నుంచి చేపట్టిన తాగునీటి పైప్ లైన్**
**నిర్మాణం పూర్తి చేయాలన్న సునీత..**
**పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని విజ్ఞప్తి..**



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో తన వాణి వినిపించారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం జీరో అవర్ లో ఎమ్మెల్యే సునీత అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లో నెలకొన్న తాగునీటి సమస్య గురించి ప్రస్తావించారు. 2మండలాల్లో సుమారు 50గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉందన్నారు. అనంతపురం రూరల్ మండలం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జనాభాకు ఇప్పుడు వస్తున్న నీరు సరిపోవడం లేదన్నారు. అందుకే ప్రభుత్వం 90కోట్ల జల జీవన్ మిషన్ నిధులతో పీఏబిఆర్ నుంచి తాగునీటి పైప్ లైన్, ట్యాంకుల నిర్మాణాలు చేపట్టారన్నారు. మెయిన్ పైప్ లైన్ అనంతపురం వరకు పూర్తి అయిందని.. ఇంకా కొంతవరకు పనులు చేయాల్సి ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయకపోవడం వలన పనులు ఆగిపోయాయన్నారు. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు ఉంటే.. వేసవిలో తాగునీటి సమస్య ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే 70శాతం వరకు పనులు పూర్తయ్యాయని.. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న బిల్స్ మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ పనులు కూడా పూర్తి చేసి పై రెండు మండలాలతో పాటు నియోజ కవర్గం లోని అన్ని మండలాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడే గ్రామాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా నీరు రాని ప్రాంతంలో వెయ్యి అడుగులు బోరు వేసినా నీరు పడటం లేదన్నారు. ఈ పరిస్థితి గమనించి.. నీటి సమస్యపై సత్వరమే స్పందించాలని ఎమ్మెల్యే సునీత కోరారు.

## మారెమ్మ విగ్రహ ప్రతిష్టకు హాజరైన మాజీ మంత్రి ,ఎంపీ ,పరిటాల శ్రీరామ్





**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం కొత్తపల్లి (కొత్తగిరి) గ్రామంలో శుక్రవారం జరిగిన మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయి ప్రముఖులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో పలువురు రాజకీయ ప్రముఖుల్ను కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి వెంకట రమణప్ప, ఎంపీ పార్థసారథి ,ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. శాస్త్రోక్తంగా వేద మంత్రాల మధ్య మారెమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామగిరి ప్రాంతంలో మారెమ్మ దేవతపై ప్రజలకు ఎంతో అపారమైన నమ్మకం ఉంది. ఈ ఉత్సవం ద్వారా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్త పరిటాల సుధాకర్, టిడిపి సీనియర్ నాయకుడు నాయకులు రామ్మూర్తి నాయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు పరంధామ యాదవ్, యువ నాయకుడు శ్రీధర్ నాయుడు మారుతి ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్ ,పేరూరు గ్రామ యూనిట్ ఇంచార్జ్ శ్రీనివాసులు, రఘు రాములు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**-నిత్యావసర సరుకులు అందించిన చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల పట్టణంలోని తిక్క స్వామి నగర్కు చెందిన వెంకటలక్ష్మి నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఘటనలో వారింట్లో ఉన్న గృహోపకరణాలు ఫర్నిచర్ వంట సామాగ్రి నిత్యవసర వస్తువులు పూర్తిగా కాలిపోయి సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితురాలు వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలతో పాటు 25 కిలోల బియ్యము నిత్యావసర సరుకులను అందజేశారు. మీ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని వారు భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిష్ రాజు తో పాటు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి నెల 1వ తేదీన ధర్మవరం ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో జీవనజ్యోతి పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న జి మహీధర్, ఆర్ వరుణ్ లు ఉత్తమ ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెడ్మాస్టర్స్ సిస్టర్ సుజాత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఫిబ్రవరి 14, 15వ తేదీలలో పల్నాడు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆ విద్యార్థులను పాఠశాల హెడ్మాస్టర్స్, సిస్టర్ సుజాత, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూ సమస్య పరిష్కారం కోసమే రీసర్వే గ్రామసభలు

**-తహశీల్దార్ లక్ష్మీనరసింహం**



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బసవనపల్లి, శివరం, అమరాపురం గ్రామ పంచాయతీలలో తాసిల్దార్ లక్ష్మీనరసిం హం మరియు తోటి రెవిన్యూ సిబ్బందితో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మేరకు రీసర్వే ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా రీసర్వే గ్రామసభ అవగాహన ర్యాలీని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో భూముల రీ-సర్వే భూహక్కు – భూరక్ష ప్రక్రియపై రైతులు, ప్రజల్లో అవగాహన కల్పించడానికి, అపోహలను తొలగించడానికి గ్రామసభలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పారదర్శకత గ్రామ సభల ద్వారా ప్రజ భాగస్వామ్యంతో, పారదర్శకంగా భూమి హక్కుల నిర్ధారణ చేయడం జరుగుతుందని సమస్యల పరిష్కారం దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు, హద్దుల వివాదాలను పరిష్కరించి రైతులకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించడం వంటి విషయాలను సూచించారు. అధికారులకు పర్యవేక్షణ మండల సర్వేయర్లు గ్రామాల్లో పర్యటించి, హద్దుల గుర్తింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పాల్గొని, రీ-సర్వే పటిష్టంగా జరగడానికి అందరూ సహకరించాలని ర్యాలీలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ విన్సెంట్ పాల్, సర్పంచ్ భాగ్యమ్మ నరసింహ మూర్తి, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, బసవనపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చంద్రశేఖర్ నాయక్, మండల సర్వేర్ పుట్టరాజు మరియు రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి

**ఎంపీడీవో గంగావతి**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగావతి సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని వసతులు విద్యా బోధనను పరిశీలించారు. ముఖ్యంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో ముచ్చటించిన ఆమె వారికి పలు సూచనలు చేశారు: పదవ తరగతి అనేది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటిదని, క్రమశిక్షణతో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున , ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టుదలతో శ్రమిస్తే అసాధ్యమైనది ఏదీ లేదని మంచి ఫలితాలను సాధించి మన మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మదరాస-ఏ-కాషిఫుల్ ఉలూమ్ ట్రస్ట్ రమజాన్ సెహరీ ఇఫ్తార్ టైమింగ్ చార్ట్ ఆవిష్కరణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక మదీనా మజీద్ లో మదరాస-ఏ-కాషిఫుల్ ఉలూమ్ ట్రస్ట్ రమజాన్ మాస ఉపవాసా సెహరీ ఇఫ్తార్ సమయాన్ని తెలిపే చార్ట్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మత పెద్దలు మదీనా మస్జిద్ ముత్తు వల్లి నాగూర్ హుస్సేన్, మస్జిద్ ఎ అబ్రార్ ముత్తువల్లి రిటైర్డ్ హెడ్మాస్టర్ మొహమ్మద్ హాషిమ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, మస్జిద్ ఏ ఖాసిమ్ ముత్తువల్లి మొహమ్మద్ ఇలియాస్, మస్జిద్ ఏ ఫిర్దోస్ ముత్తువల్లి అబ్దుల్ మునాఫ్, మొహమ్మదియా మస్జిద్ ముత్తువల్లి డాక్టర్ బుర్హానుద్దీన్, ఆర్బిఐ నేషనల్ ప్రెసిడెంట్ ముహమ్మద్ తాహిర్, తదితరుల చేతులు మీదుగా రమదాన్ సెహరి ఇఫ్తార్ సమయాన్ని తెలిపే చార్ట్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమదాన్ సమయపాలన టైం టేబుల్ ద్వారా ముస్లిం సోదర సోదరీమణులు తమ ఉపవాసాలు, ప్రార్థనలను సమయపాలనతో నిర్వహించగలరని వారు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండలం విద్యుత్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. గోరంట్ల వానువోలు సబ్ స్టేషన్ సాధారణ మరమ్మత్తులు కారణంగా ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు రైతులు గమనించవలసినదిగా ఆయన తెలిపారు.

## గుంటిపల్లి తండాలో సిసి రోడ్డుకు భూమిపూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని గుంటిపల్లి తండాలో సిసి రోడ్డు నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో చేపట్టారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మంత్రి నిధులతో సిసి రోడ్డుకు వానవోలు పంచాయతీ గుంటిపల్లి తండాలో సిసి రోడ్డు నిర్మాణానికి 5లక్షల నిధులతో శుక్రవారం నాడు టిడిపి నాయకులు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్ సింగల్ విండో అధ్యక్షులు బెల్లంచెరువు చంద్ర, యువదళం అధ్యక్షులు పచ్చా అశోక్, మాజీ సర్పంచ్ ఉత్తమ్ రెడ్డి, మాజీ ఎంపీపీ విద్యధరణి, యువ నాయకులు, నిమ్మల శ్రీధర్, టైలర్ రమణ, లక్ష్మీనారాయణరెడ్డి, ఈశ్వర్, మేదర శ్రీనివాసులు, లక్ష్మి నారాయణ రవి నాయక్ కేశవరెడ్డి, వెంకటశివారెడ్డి, మాజీ ఎంపీటీసీ జిలాన్, రాజారెడ్డి, బాలకృష్ణ, శివ, వృషభ, క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్, హరీష్, కాంట్రాక్టర్ రాంగ్లానాయక్, సూర్య ప్రకాష్ రెడ్డి, సుబహాన్, ఆది, కళ్యాణ్ నాయక్, వెంకట్ రామ్ నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్, శివాజీ నాయక్, శ్రీశైలం శ్రీనివాసులు, గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో బ్రహ్మరథోత్సవం విజయవంతం చేద్దాం

రథోత్సవం నాడు 12 గంటలకు అందరూ ఆలయానికి చేరుకోవాలి.
చైర్మన్ రమా నందన్

లేపాక్షి మేజర్ న్యూస్: అందరి సహకారంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దామని ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. స్థానిక ఆలయం వద్ద శుక్రవారం నాడు ఆయన, ఈవో నరసింహామూర్తి విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలన్నారు, 15,16 న ఆలయం వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివార్ల దర్శనం కల్పిస్తామన్నారు. ఉత్సవాల రోజున ఆలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారముతో ఆలయం వద్ద అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగిందని తిరుగుతుందన్నారు. శివరాత్రి జాగరణ రోజున స్థానిక కళాకారులకు పెద్దపీట వేస్తామని, ఆ తర్వాత సినీ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు , 15,16వ తేదీలలో విఐపి దర్శనాలు ఉండవన్నారు, వికలాంగులకు,వృద్ధులకు చిన్నారులకు తూర్పు ద్వారం నుండి దర్శనానికి ఏర్పాట్లు చేస్తామన్నారు, రథోత్సవ సందర్భంగా ఉత్సవమూర్తులను 12 30 నిమిషాలకు రథోత్సవం వద్దకు తీసుకువెళ్లడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ 12 గంటలకల్లా ఆలయంలోకి చేరుకుని మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అనంతరం మున విగ్రహాలను ఊరేగింపుగా రథోత్సవం వద్దకు తీసుకోవడం జరుగుతుందన్నారు, కావున ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ఆలయానికి రావాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీ నరసింహ శర్మ, పురావస్తు శాఖ అధికారి రాము తదితరులు పాల్గొన్నారు.



# అక్కమ్మ గార్ల దేవస్థానం హుండీ లెక్కింపు



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలమేరకు గవర్నమెంట్ అధికారి ఈవో బాబు పోలీసుల దేవస్థానం కమిటీ సమక్షంలో భక్తులు వేసిన కానుకలు ఉండి లెక్కింపు జరిగినది రానున్న అక్కమ్మ దేవస్థానం నూతన ఉగాది జాతర సందర్భముగా వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై. పి రమేష్ దేవస్థానం చైర్మన్ పద్మావతి నాగరాజు కౌన్సిలర్ వెంకటేశులు,, ఒంటిమిది సత్తి ,గోల్డ్ స్మిత్ ప్రసాద్ మాజీ కౌన్సిలర్, గోపాల్ వడ్డే రమేష్,కమిటీ మెంబర్లు దేవస్థానం పూజారులు కార్యవర్గనిర్వాహకులు హుండీ లెక్కింపు కార్యక్రమం వీరి పర్యవేక్షణలో జరిగినది. సంవత్సరము ఆదాయంఇది దేవస్థానం లోపల ఉన్న హుండీ మాత్రమే లెక్కించినది 3.85.359రూపాయలు భక్తుల కానుకల రూపంలో ఆదాయము వచ్చింది అని ఆలయ కమిటీ తెలియజేశారు.

## తిమ్మమాంబ ఉత్సవాలకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు

కదిరి, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ ఆదేశాల మేరకు నంబులపూలకుంట మండలంలోని తిమ్మమ్మ మ్రిమాను నిర్వహిస్తున్న తిమ్మమాంబ ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు కదిరి డిపో మేనేజర్ రామకృష్ణ తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా లోని ఆరుడిపోలనుండి 12 బస్సులు, కొక్కంటి క్రాస్, రెక్కమాను నుండి ప్రతి 10 నిమిషాలకు, కదిరి బస్టాండు నుండి ప్రతి 15 నిమిషాలకు ఒక్క స్పెషల్ బస్సును నడపనున్నట్లు కదిరి డిపో మేనేజరు తెలిపారు. ఈ బస్సులలో ఫ్రీ శక్తి పథకం వర్తించునని డిపో మేనేజరు తెలిపారు. 15న ఆదివారం జరుగు జాగరణకు, 16న సోమవారం జరుగు మొక్కుబడులు, పూజలకు కదిరి డిపో నుండి ప్రత్యేక బస్సులను కదిరి బస్టాండు నుండి ప్రతి 30 నిమిషాలకు ఒక్కబస్సు చొప్పున 10 బస్సులను గాండ్ల పెంట,రెక్కమాను మీదుగా నడుపుతున్నట్లుపేర్కొన్నారు. కదిరి బస్టాండు నందు, జీవిమాను సర్కిల్ వద్ద, రెక్కమాను వద్ద, కొక్కంటి క్రాస్ వద్ద ప్రత్యేక శిబిరాలు వేసి, ప్రయా ణికులకు వసతి కల్పించనున్నాము.చిత్తూరు జిల్లానుండి వచ్చే భక్తాదుల సౌక ర్యార్థము ములకల చెరువు నుండి కొక్కంటి క్రాస్ ద్వార 3 స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్టాండు నందు క్యాంప్ ఇన్-చార్జుగా పెద్దన్న, మర్రిమాను వద్ద ట్రాఫిక్ సూపర్వైజరు షామీర్ ఖాన్, ఎడిసిబి.ఉత్తన్నను, కొక్కంటి క్రాస్ వద్ద నాగమునెప్ప లను క్యాంప్ ఇన్-చార్జులుగా నియమించారు. భక్తాదులు ఈ సేవలను వినియోగం చుకోవాలని డిపోమేనేజరు కోరారు.

## వికలాంగుడిపై విచక్షణారహితంగా దాడి

అడ్డుకున్నా వినకుండా మద్యం మత్తులో దాడికి పాల్పడిన పెట్రోల్ బంక్ సిబ్బంది

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని శారద నగర్ లో భారత్ పెట్రోల్ బంక్ వద్ద వికలాంగుడి పై పెట్రోల్ బంక్ సిబ్బంది విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన ఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఒక్కసారిగా అతనిపై వికలాంగుడు అని దూషిస్తూ చెప్పలేని మాటలతో అతనిపై విచక్షణను కోల్పోయి దాడికి పాల్పడినట్లుగా బాధితుడు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. వికలాంగులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. తాను ఎలాంటి తప్పిదం చేయకపోయినా మేనేజర్ అడిగినందుకు తాను పెట్రోల్ బంక్ వెళ్లానని అయితే అక్కడి సిబ్బంది తనపై దౌర్జన్యం చేసి విచక్షణ రహితంగా దాడికి పాల్పడినట్లుగా బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనకు సంబంధించి వన్ టౌన్ పోలీసులు వద్దకు వెళితే వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారన్నారు.

## ఎగువతూపల్లిలో డెంగ్యూ కేసు

గ్రామాన్ని సందర్శించిన జిల్లా మలేరియా అధికారి



ఎన్ పికుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎగువతూపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పుష్పావతికి డెంగ్యూ సోకింది. శుక్రవారం జిల్లామలేరియా అధికారి లక్ష్మణనాయక్ గ్రామాన్ని, వారి ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా పుష్పావతికి పలుకరించి వ్యాధి ఏదశలో ఉన్నదని తెలుసుకున్నారు. ప్రతిరోజు ఆమెకు వైద్య చికిత్సలు అందించాలని వైద్య అధికారులు ఆదేశించారు. ఆమె స్వగృహం చుట్టుపక్కల, తొట్టెల్లో నీరు నిల్వ ఉన్న లేకుండా తొలగించి పరిశుభ్రమైన నీరును ఉంచుకోవాలని తెలిపారు. రాత్రి సమయంలో దోమల బెడదలేకుండా దోమతెరలను ఉపయోగిం చాలని, అలాగే పాగింగ్ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాష, ఎంపిహెచ్ఓ వెంకటేశు స్థానిక సూపర్వైజర్ మహేశ్వర్ రెడ్డి, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరు వర్గాలపై కేసు నమోదు

ఎన్.పికుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇరువర్గాలు స్థల వివాదంపై ఘర్షణ పడ్డారు. ఈ విషయం పై ఇరువురు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ముత్యా లప్ప విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాములూరి ఆంజనేయులు వర్గం ఐదు మందిని పై, టంగుటూరి శివశంకర్ వర్గం నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రైతులకు యూరియా పంపిణీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుంజేపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులకు గురువారం ప్రభుత్వం పంపిణీ చేసిన యూరియా విక్రయాలను ప్రారం భించారు.యూరియా అవసరమైన రైతులు ఇబ్బందులు పడకూ డదని ఆలోచనతో ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేపట్టిందన్నారు. రైతుల యూరియా అవసరాలను గుర్తిం చిన ప్రైవేటు ఎరువుల దుకాణదా రులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తు న్నట్లు తమపై అదనపు భారం పడుతున్నట్లు రైతుల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావ డంతో ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టిందని అందులో భాగంగా ఎమ్మార్పీ ధరల మేరకు, రైతాంగ అవసరాల మేరకు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేపట్టిందన్నారు. గుంజేపల్లి రైతు సేవా కేంద్రానికి మొదటి విడతగా సుమారు 250 బస్తాల యూరి యా మంజూరు చేయడం జరిగిందని అవసరమైన రైతు లందరికీ అందేలా చర్యలు చేపట్టామని తెలుగుదేశం పార్టీ రైతు సంఘం కార్యదర్శి రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, కోట్ల బాబి ఈ సందర్భంగా తెలియ జేశారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకున్న రైతులకు యూరియా ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంజేపల్లి టిడిపి నాయకులు త్రిలోక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్ ,స్థానిక టిడిపి నాయకులు రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

పదవ తరగతి విద్యార్థిను మెరుగైన ఫలితాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
జిసిడిఓ అనిత



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శు క్రవారం జిసిడిఓ అనిత ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులకు అందిస్తున్న పౌష్టికాహారం భోజన నాణ్యతను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థినిలకు మెరుగైన ఫలితాలు సాధన కోసం కృషి చేయాలని ఎస్ఓ లక్ష్మీకి సూచించారు. ఈ సందర్భంగా జిసిడిఓ మాట్లాడుతూ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల తీరును ఆమె పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలు విద్య వైద్యం భోజన ఇతర సౌకర్యాలపై ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇస్తున్న పాలు కూరగాయలు, గుడ్లు, ఇతర వస్తువులు నాణ్యంగా ఉన్నాయా? లేదా? అని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. విద్యార్థినులకు సకాలంలో అల్పాహారంతో పాటు భోజనం వడ్డించాలని ఎస్ఓను ఆదేశించారు. అదేవిధంగా పరీక్షల్లో మంచి ఫలితాలు కూడా సాధించాలని సూచించారు. విద్యార్థినిలకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## నల్లమాడ ఎంపీడీవో గా అంజనప్ప



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ మండల నూతన ఎంపీడీవో గా డి.అంజనప్ప శు క్రవారం ఎంపీడీవో కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని రోజులుగా ఇంచార్జ్ ఎంపీడీవో గా గజ్జల శ్రీనివాసరెడ్డి బాధ్యతలు నిర్వహించారు. ఓబులదేవరచెరువు మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న డి.అంజనప్ప నల్ల మాడ మండల ఇంచార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించడ జరిగింది. ఈ సందర్భంగానే పలువురు సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది నూతనంగా బాధ్యతలు స్వీకరిం చిన ఎంపీడీవోకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. మండల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పలువురు తెదేపా నాయకులు పూల మాలలు వేసి దృశ్యాలతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ శంకర, బుట్టి నాగ భూషణ నాయుడు, కోట్ల మంజునాథ రెడ్డి, హరి పలువురు ఉన్నారు.

## జాతీయ స్థాయి గోల్ షాట్‌బాల్ పోటీల్లో సత్తా చాటిన బ్లూ మూన్ విద్యార్థులు



కదిరి, మేజర్ న్యూస్: బ్లూ మూన్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి పునీత్ రాజ్, రేవంత్ 9వ తరగతి తరుణ్, దేవేంద్రలు ఇటీవల తిరుపతిలో జరిగిన 3వ జాతీయ సబ్ జూనియర్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో రాష్ట్ర టీమ్ తరుపున పాల్గొ ని విశేషంగా రాణిం చినట్లు విద్యాసంస్థల అధినేత ఎం.శివ శంకర్ తెలియజేసారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు మంచి ప్రాముఖ్యత కల్పిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సురేంద్రరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జి. రామాంజులురెడ్డి, మధ రెడ్డి, గోల్ షాట్ బాల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**-100 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు**

**- ఎస్పీ సతీష్ కుమార్...**



**హిందూపురం, మేజర్ న్యూస్ :-** శివరాత్రి బ్రహ్మోత్సవాలు లేపాక్షి లో నాలుగు రోజులపాటు ఘనంగా నిర్వహించినున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లేపాక్షిలో పర్యటించి స్థానిక అధికారులకు పలు సూచనలు అందించారు. ఆయన డి.ఎస్.పి మహేష్ తో మాట్లాడుతూ 14 వ తేదీ సాయంత్రం నుండి భద్రత ఏర్పాట్లు ఎక్కడెక్కడ నిర్వహించాలని తెలియజేశారు. 15 వ తేదీన ట్రాఫిక్ కు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని తెలిపారు. స్థానిక పోలీసులతో పాటు మరో వంద మంది పోలీసులతో బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. దేవాలయంలో సీసీటీవీ లను పరిశీలించారు .14 సాయంత్రం నుండి 18 వ తేదీ వరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడతామని జిల్లా ఎస్పీ మీడియాకు తెలిపారు. రథోత్సవం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.సమీప ప్రాంతాల్లో ఓపెన్ డ్రింకింగ్, ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. సీసీ కెమెరాలు, నైట్ విజన్ డ్రోన్ల ద్వారా నిఘా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ జనార్ధన్, ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, స్థానిక ఎస్సై పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్** రోజువారీ పారిశుధ్య పనుల పర్యవేక్షణను మున్సిపల్ కమిషనర్ యం.జస్వంత రావు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రోడ్డు లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను పరిశీలించారు. అనంతరం నగరంలో ప్రదాన రహదారులన్నీ పట్టణంలోని మూడు ఫ్లైఓవర్ లలో కూడా ప్రతి రోజు స్వీపింగ్ చేయించాలని ఎం హెచ్ఓ శానిటరి ఇన్స్పెక్టర్స్ ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం అన్న క్యాంటీన్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రోడ్డు ను సందర్శించి అల్పాహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రత మరియు టోకెన్ల పంపిణీ పనులను పర్యవేక్షించారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రోడ్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. అనంతపురం నగరంలోని ప్లాస్టిక్ హొల్ సేల్ వ్యాపారస్తులకు, కిరాణా షాప్ యజమానులకు, హోటల్ యజమానులకు తోపుడు బండ్లు వ్యాపారస్తులకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకూడదని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అట్లు వినియోగించిన వ్యాపారస్తుల పైన అపరాధ రుసుము విధించబడునని తెలియచేశారు. నగరంలోని ప్రజలు కూడా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలని విన్నవించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణ కు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, 6 వ సర్కిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, సంబంధిత శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం :ఎంఈఓ





**పుట్లూరు,మేజర్ న్యూస్ :**శింగనమల మండలంలోని సలకం చెరువు గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ స్కూలుకు చెందిన పదవ తరగతి విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్ళి వారు ఎలా చదువుతు న్నారోనని పరిశీలించినట్లు ఎంఈఓలు నరసింహా రాజు,శివప్రసాద్,పాఠశాల ఇంచార్జ్ అబ్దుల్ షూకుర్ తెలియజేశారు. విద్యార్థుల చదువుల గురించి వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల విద్యార్థిని హరిప్రియ వారి తండ్రి సుబ్రహ్మణ్యం తల్లి అరుణకుమారి ఇంటి వద్ద రోజు బాగా చదువుతుందా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది.టెన్త్ పరీక్షల్లో ఎన్ని మార్కులు సాధిస్తావని హరిప్రియను వారు ప్రశ్నించగ 560 మార్కులు తెచ్చుకుంటానని చెప్పడంతో విద్యార్థినికి మార్కులు పెంచుకోవడానికి వారు సలహాలు,సూచనలు అందించారు.అదే గ్రామంలోని పూజిత,లోకనాథ్, వంశీ,పవన్ కుమార్, మరికొంతమంది విద్యార్థుల ఇండ్లను సందర్శించి పరీక్షా సమయంలో పిల్లలకు సెల్ ఫోన్ ,టీవీ సీరియల్స్ చూడకుండా చూడాలని విద్యార్థుల తల్లి,దండ్రులకు వారు సూచించారు.పరీక్షా సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని తెలియజేశారు.

## అక్రమ మట్టి తవ్వకాల్లో... మంత్రి పేరును ప్రస్తావించటానికి

# సిగ్గుగా లేదా?

**ప్రసిద్ధ పెన్నహోబిలం క్షేత్రాన్ని రాజకీయాల్లోకి తీసుకురావద్దని హెచ్చరిక**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేరును పెన్నహోబిలం అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారంలోకి లాగడానికి సిగ్గుగా లేదా అని వైకాపా నాయకులపై తెదేపా నాయకులు విజయ భాస్కర్, రేగాటి నాగరాజు, జంగడి గోవిందు మండిపడ్డారు. పెన్నోహోబిలం మట్టి తవ్వకాలపై వైకాపా నాయకులు తెదేపా పార్టీపై ఆరోపణలు చేయడాన్ని వారు శుక్రవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు పెన్నహోబిలం పరిసరాల్లో మట్టి తవ్వకాల ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రమంత్రి కేశవ్ పై నిరాధార ఆరోపణలు చేయడం వైసీపీ నాయకుల అసహనానికి నిదర్శన మని పేర్కొన్నారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు మట్టి దందాలు ప్రోత్సహిస్తాడా అని సూటిగా ప్రశ్నించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలంలో మట్టి తవ్వకాలపై విలేకరుల సమావేశం నిర్వహించి తెదేపా పై ఆరోపణలు చేసిన మాజీ పెన్నహోబిలం చైర్మన్, వైసీపీ జిల్లా కార్యదర్శి ముత్తులూరు అశోక్ కుమార్ వైఖరి పై నేతలు తీవ్రంగా స్పందించారు. ఒకవైపు స్వయంగా ఓ అధికారికి ఫోన్ చేసి "మనవాళ్లే మట్టి తవ్వుకుంటారు, చూసి చూడనట్టు ఉండండి " అని చెప్పి, మరోవైపు విలేకరుల ముందుకు వచ్చి ఆరోపణలు చేయడం తమ దొంగ వైఖరి కాదా అని నిలదీశారు. సంబంధిత అధికారి కూడా ఫోన్ కాల్ జరిగినట్లు అంగీకరించిన నేపథ్యంలో అశోక్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత వైకాపా పాలనలోనే అక్రమ మట్టి తవ్వకాల ఆరోపణలు వచ్చాయని తెదేపా నాయకులు గుర్తు చేశారు. అప్పుడు ఎవరు అధికారంలో ఉన్నారు. ఎవరిపై భూకబ్జాల కేసులు నమోదయ్యాయని ప్రశ్నించారు. ముందుగా ఆత్మ పరిశీలన చేసుకోవాలని వైసిపి నాయకులకు సూచించారు. వైకాపా నాయకులు రెండు రోజుల క్రితం ఎక్కడ విలేకరులతో మాట్లాడారరో అక్కడికే వెళ్లి వారి ఆరోపణలు పూర్తిగా నిరాధారమని స్పష్టం చేశారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మంత్రి పేరు లాగడం మానాలని, పవిత్ర క్షేత్రాన్ని రాజకీయాల కోసం వాడుకోవద్దని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామకృష్ణ, ఇంద్రావతి సుధాకర్, రాజశేఖర్, తిమ్మారెడ్డి, రఘు రాములు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన

**- అనంతపురం మహిళా డీఎస్పీ**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలోని అబ్బాస్ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మహిళల భద్రతతో పాటు పలు సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి అనువర్తనం ఉపయోగాలను అతను వివరించారు. ప్రమాద పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో పోలీసు సహాయం పొందవచ్చని తెలిపారు. అత్యవసర బటన్, స్థాన నిర్ధారణ వ్యవస్థ, సన్నిహితులకు సమాచారం పంపే విధానం వంటి అంశాలపై స్పష్టత ఇచ్చారు.అలాగే బాల్య వివాహాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే 1098 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.పిల్లలపై లైంగిక దాడులు, వేధింపులపై అమలులో ఉన్న పిల్లల రక్షణ చట్టం గురించి కూడా వివరించారు. ఈ చట్టం కింద నేరం చేసిన వారికి కఠిన శిక్షలు ఉంటాయని, పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.
మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై మాట్లాడుతూ, గంజాయి వంటి పదార్థాలు వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తును నాశనం చేస్తాయని అతను హెచ్చరించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా లేదా వినియోగం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.అంతర్జాల మోసాలు, ఎలక్ట్రానిక్ మోసాలు, ఒక్కసారి ఉపయోగించే సంకేత సంఖ్య ద్వారా జరిగే మోసాలపై కూడా అవగాహన కల్పించారు. ఇలాంటి నేరాల బారిన పడితే వెంటనే 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని అతను తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రత, చట్టాలపై స్పష్టత పెరిగిందని కళాశాల నిర్వాహకులు తెలిపారు.

# ఐసిడిఎస్ పిడి అవినీతి ఆరోపణలపై విచారణ ముమ్మరం

- ఆర్జేడీ రోహిణి ఆధ్వర్యంలో రోజంతా విచారణ
- పీడీ పై ఇద్దరు సిడిపిఓలు, టిడిపి, బీఎస్పీ నాయకులు పిర్యాదు వెల్లువ
- ఆధారాలతో సహా సమర్పించిన ఫిర్యాదుదారులు
- ఈ స్థాయిలో ఆధారాలు ఎక్కడి నుంచి వచ్చాయి
- ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఆర్జెడి



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ అవినీతి అక్రమాలు వేధింపుల ఆరోపణలపై పలువురు బాధితుల ఫిర్యాదుతో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ సీరియస్ గా పరిగణించింది. ఇక్కడ జరుగుతున్న పరిణామాలపై పూర్తిస్థాయిలో విచారణ నిమిత్తం కర్నూలు ఆర్జెడి రోహిణి రాష్ట్ర శాఖ ఏర్పాటు చేసింది. దీంతో ఆర్జెడి రోహిణి శుక్రవారం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి ధర్మవరం విచారణ చేపట్టారు. ప్రాజెక్టు డైరెక్టర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమ అవినీతికి సహకరించనీ వారిపై వేధింపులు గురిచేయడం తమ అడుగులకు మడుగులోత్తే సిడిపిఓలు గుత్తేదారులతో కుమ్మక్కై భారీగా అక్రమార్చనకు పాల్పడుతోందని ఏకంగా బహుజన సమాజ్ వాజ్ పార్టీ నాయకులు సాకే వినయ్ కుమార్, కూటమి నాయకులు చంద్రమోహన్ నాయుడు సత్యనారాయణ తదితరులు ఏకంగా రాష్ట్ర ప్రిన్సిపుల్ కార్యదర్శి కి లికితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో పాటు సీఎం ఓలో సైతం ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ప్రిన్సిపుల్ కార్యదర్శి విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే.

### కాలక్షేపంతో సాగదీత....

విచారణ నిమిత్తం విచ్చేసిన ఆర్జెడి రోహిణి బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ పక్కన పెట్టి కాలక్షేపం మాటలు మాట్లాడుతూ అసలైన సబ్జెక్టును మరుగున పడేలా చేశారన్న అపవాదు లేకపోలేదు. సాక్షాత్తు తమ సొంత శాఖకు చెందిన పలువురు సిడిపిఓలు తమపై పిడి వేధింపులు అవమానాలతో పాటు నెల నెల డబ్బులు వసూలు చేస్తోందంటూ ఏకంగా ప్రిన్సిపుల్ సెక్రటరీకి చేసిన ఫిర్యాదు పై విచారణ చేపట్టకపోగా సదరు సిడిపిఓల బాధలను వారు ఎదుర్కొంటున్న అవమానాలపై ఏకరువు పెట్టిన పట్టించుకోలేదన్న విమర్శలు పలువురు సి డిపోల ద్వారా వ్యక్తమవుతోంది. ఈ మాత్రానికి విచారణ అవసరమా అంటూ లోలోపల కుమిలిపోయే పరిస్థితి ఆ సిడిపిఓల్లో వ్యక్తమైనట్లు విశ్వసినీయ సమాచారం.

### ఇవిగో ఆధారాలు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిందే.....

ఇవిగో కావలసినన్ని ఆధారాలు సమర్పిస్తున్నాము... నిష్పక్షపాతంగా విచారించి అవినీతి ప్రాజెక్టు డైరెక్టర్ ని సస్పెండ్ చేయాల్సిందేనంటూ బీఎస్పీ నాయకులు వినయ్ కుమార్, గరిసనపల్లి బాబు నారాయణస్వామి ఎస్సీ జన సంఘం నాయకులు శ్రీనివాసులు కూటమి నాయకులు చంద్రమోహన్ నాయుడు సత్యనారాయణ తదితరులు ఆర్జెడి కి విన్నవించారు. మొదట్లో ఆర్జెడి ఫిర్యాదుదారులపై ఒకింత అసహనం వ్యక్తం చేయడంతో ఫిర్యాదుదారులు ఆర్జెడి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో చేసేదిలేక ఫిర్యాదుదారులతో ఏకీభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ ఉన్న వాస్తవాలను వక్రీకరించి స్థాయిలో పిడికి అనుకూలంగా మాత్రం మళ్లీ ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో మెత్తబడిన ఆర్జెడి సామరస్యంగా మాట్లాడుతూ ఆధారాలు ఉంటే సమర్పించాలని కోరడంతో పిడి ప్రమీల 8 నెలల కాలంలో ఆమె అవినీతి అక్రమాలు సాక్షా దారాలతో సహా సమర్పించారు. ఆదారాలను చూసిన ఆర్జేడి ఒకింత ఆశ్చర్యాన్ని గురయ్యారు. ఇంత పెద్ద స్థాయిలో ఆధారాలు ఎక్కడి నుంచి లభించాయని ఫిర్యాదుదారులను ప్రశ్నించారు. దీంతో మా స్థాయిలో మేము ఆధారాలతో సహా తెచ్చామని ఈ ఆధారాలపై మీరు ఎటువంటి చర్యలు చేపడతారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదంతా నా పరిధిలో లేదని మీరిచ్చిన ఆధారాలు ఇక్కడ జరుగుతున్న పరిణామాలను పై స్థాయి అధికారులకు విన్నవించడమే తమ డ్యూటీ అని వారు ఎటువంటి నిర్ణయం తీసు కుంటారో నాకు తెలియదు అంటూ ఆమె సమాధానం చెప్పారు.

### ధర్మవరంలో ఏకపక్షంగా విచారణ...

ధర్మవరం టిడిపి ఓ కార్యాలయంలో జరుగుతున్న పరిణామాలతో పాటు ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీల వల్ల తనకు జరుగుతున్న అవమానాలు వేధింపులపై అప్పటి సిడిపిఓ లక్ష్మి రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డికి నీకు తప్పుర్వకంగా ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటిపై విచారణకు వచ్చిన ఆర్జెడి రోహిణి, పీడిని పక్కనే పెట్టుకొని విచారణ చేయడం ఉన్న అంగన్వాడి కార్యకర్తలను ఆశ్చర్యాన్ని గురిచేసింది. ఒకవైపు బెదిరిస్తూనే మీ అభిప్రాయాలు చెప్పాలని పేర్కొంటుండడంతో దిక్కుతోచల పరిస్థితి అంగనవాడి కార్యకర్తల్లో నెలకొంది. అవును కాదు తెలియదు అనే పదాల్లో ఆ ప్రశ్నను బట్టి సమాధానం ఇవ్వాలని ప్రతి ఒక్కరి చేతిలోకి పేపర్లు పంచి అందులో రాయించుకొని వారి అడ్రెస్స్ తో సహా తీసుకోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. పిడి వ్యవహారం వల్ల శాఖ ప్రతిష్ట దెబ్బతిందని ఆ శాఖ వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.అ శాఖను ప్రక్షాళన చేయకపోతే వివాదాలు మరింత ముదిరి, వ్యవస్థ భ్రస్తుపట్టే ప్రమాదం లేకపోలేదని ఐసీడీఎస్ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# మెడికల్ ఫార్మా మాఫియా పై 14న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు

- గోడపత్రికల ఆవిష్కరణలో
సిపిఐ జిల్లా కార్యదర్శి పి .నారాయణస్వామి పిలుపు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మెడికల్ ఫార్మా మాఫియా ఆగడాలను అరికట్టాలని.. ఈనెల 14న సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న.. ఆందోళనలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోనీ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో రాష్ట్ర వ్యాప్తంగా గోడ పత్రికలను సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బోగస్ మందుల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయను, ఇతర దేశాలలో దశాబ్దం క్రితమే నిషేధించిన ఔషధాలను కొనుగోలు చేసి వాటిని తెలుగు రాష్ట్రాలకు తీసుకువచ్చి నిలువల పేరుతో డ్రగ్స్ కంట్రోల్ విభాగం నుంచి అనుమతులు పొంది ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నడుస్తున్నారని ధ్వజమెత్తారు. చిన్న పిల్లలకు సంబంధించిన ఒక నిషేధిత టానిక్ మార్కెట్లో విస్తృతంగా విక్రయం అవుతున్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ డ్రగ్స్ యంత్రాంగం సంవత్సరానికి సుమారు రూ. 1000 కోట్ల వరకు లంచాల రూపంలో ఈ బోగస్ మాఫియా తయారీదారుల పంపిణీదారుల నుండి స్వీకరిస్తున్నట్లు ప్రాథమిక అంచనాలు ఉన్నాయన్నారు. ఈ అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకుపోవడంతోనే ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 60000 మందుల దుకాణాలు కొనసాగుతున్నాయని అందులో బీఫార్మసీ ఎం ఫార్మసీ వంటి అర్హతలు కలిగిన వ్యక్తుల ఎంతమంది ఉన్నారో సృష్టి రత లేదన్నారు ఒకవైపు 30000 మంది అర్హత కలిగిన వారు లేరని మరోవైపు 30000 మంది భోగ సర్టిఫికెట్లతో అనహర్వుల మందులు విక్రయాలు నిర్వహిస్తున్నారు అన్నారు. ఫార్మసీ చదివిన యువత భవిష్యత్తు ఏమిటని ఆయన ప్రశ్నించారు ఇప్పటివరకు సుమారు నాలుగువేల బోగస్ సర్టిఫికెట్లను రద్దు చేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు మందుల విక్రయంలో నాణ్యత పరిమాణాలు పాటించకపోవడం అవగాహన లేని వ్యక్తులతో విక్రయాలు నిర్వహించడం ప్రజా ఆరోగ్యానికి తీవ్ర ముప్పు అని హెచ్చరించారు. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున ,కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, టి నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, రాజేష్ గౌడ్, రమేష్ ,నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, జిల్లా సమితి సభ్యులు అల్లిపిర ,ఎల్లుట్ల నారాయణస్వామి, సంగప్ప, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రామగిరిలో వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం..



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి లోని శివాలయంలో శుక్రవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరగడం విశేషం. భక్తుల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ లోక కల్యాణం కోసం జరిగిన ఈ వేడుక ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ ఉత్సవం లో పెళ్లి కుమారుడి వైపు వారు, పెళ్లి కుమార్తె వైపు వారు ఎదురెదురుగా నిలబడి సంప్రదాయబద్ధంగా సాగే ఈ వేడుకతో ఉత్సవం ప్రారంభమైంది. అభిజిత్ లగ్నంలో శివయ్య పార్వతీ దేవికి మంగళసూత్ర ధారణ చేసే ఘట్టాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. స్వామి, అమ్మవార్లు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకునే వేడుక కనువిందుగా సాగింది. భక్తుల రద్దీ ఏర్పాట్లురామగిరి పరిసర ప్రాంతాల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణాన్ని వీక్షించిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శివ నామస్మరణతో మారుమోగింది . ఆలయ ప్రాంగణంలో భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రామగిరిలో జరిగే శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించడం వల్ల కన్యలకు సుగుణవంతుడైన భర్త లభిస్తారని, దంపతుల మధ్య అనురాగం పెరుగుతుందని భక్తుల నమ్మకం.

## మారెమ్మ విగ్రహ ప్రతిష్టకు హాజరైన తహసీల్దార్ ...



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని కొత్త గిరి గ్రామ పరిధిలోని భక్తజన సమూహం మధ్య మారెమ్మ విగ్రహ ప్రతిష్టను అత్యంత వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ చెన్నకేశవ నాయుడు మరియు రెవెన్యూ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా జరిగిన విగ్రహ ప్రతిష్టాపన, హోమాలు మరియు ప్రత్యేక పూజల్లో అధికారులుపాల్గొనిఅమ్మవారినిదర్శించుకున్నారు. కేవలం అధికారిక కార్యక్రమాలే కాకుండా, స్థానిక సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజలతో మమేకం కావడంలో భాగంగా అధికారులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధికారుల హాజరు స్థానిక ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ వారు రెవెన్యూ అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వోతో పాటు డిప్యూటీ తహశీల్దార్ శంకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పురుషోత్తం, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు, టిడిపి యువ నాయకుడు శ్రీధర్ నాయుడు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పీడీపై ఫిర్యాదు ఉంటే ధర్మవరంలో
## పీడీని కలిసి విచారణ ఎందుకు?

- ఎస్సీ జన సంఘం



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో నమోదైన అవినీతి ఫిర్యాదులపై పుట్టపర్తిలో విచారణ నిర్వహించిన అనంతరం, శుక్రవారం సాయంత్రం ధర్మవరం ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కార్యాలయానికి వెళ్లి, ఆరోపణలు ఎదుర్కొంటున్న పీడీ సమక్షంలోనే విచారణ జరపడం ఎంతవరకు సబబు అనే ప్రశ్నలను ధర్మవరంలో ఒక ప్రకటనలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర కార్యదర్శి నిడిగల్లు ధను తెలియజేశారు .ఫిర్యాదులు ఇచ్చిన అధికారినే సమక్షంలో ఉంచి విచారణ నిర్వహిస్తే, నిజాలు బయటకు వస్తాయా? అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు తమపై జరిగిన అవినీతి, వేధింపుల విషయాలను స్వేచ్ఛగా వెల్లడించగలరా? అనే సందేహాలు వ్యక్తం చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిని తాత్కాలికంగా విధుల నుంచి తప్పించి, స్వతంత్ర వాతావరణంలో, ఎలాంటి ఒత్తిడి లేకుండా సిబ్బందిని వేరుగా పిలిపించి విచారణ జరపాలని ఎస్సీ జన సంఘంము ధర్మవరం డివిజన్ ఇంచార్జ్ సంఘాల శీను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సాక్ష్యాలు ప్రభావితం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజా ధనం దుర్వినియోగం, అంగన్వాడీ కేంద్రాల్లో స్టేషనరీ సరఫరా అవకతవకలు, వన్ స్టాప్ సెంటర్ లో అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ జన సంఘం మరోసారి ప్రభుత్వాన్ని కోరింది. “ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారితో కలిసి విచారణ చేస్తే పారదర్శకత ఎలా ఉంటుంది?” అని ఎస్సీ జన సంఘం ప్రశ్నించింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ ఇంచార్జ్ సంఘాల శీను, నాయకులు గరిసినపల్లి బాబు,నారాయణస్వామి పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

## ఏ ఎంఈఓను సన్మానించిన మహిళా ఉపాధ్యాయులు

**కుందుర్పి(మేజర్ న్యూస్) :** మండల కేంద్రమైన కుందుర్పి లో జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాధాస్వామి విద్యాలయం మహిళా ఉపాధ్యాయులు స్థానిక ఎంఈఓ లక్ష్మీదేవిని దుశ్యాల పూలమాలతో ఘనంగా సత్కరించారు. రాధాస్వామి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు ఆధ్వర్యంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు ఎంఈఓ కార్యాలయంలోని మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీదేవిని దుశ్శాలవ పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఈఓ టు తిప్పేస్వామి తో పాటు సిబ్బందికి స్వీట్లు అందించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మహిళా సాధికారత లో భాగంగా మహిళల హక్కులన్నింటినీ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని వారు చేపట్టిన బాధ్యతలు ఒత్తిడి లేకుండా నిర్వహించగలిగే సామర్థ్యం మహిళలకు రావాలన్నారు.





మహిళా సాధికారతకు ప్రధాన ఆయుధం చదివేనని ప్రతి మహిళా ఉన్నత చదువులు చదువుకున్నప్పుడే సాధికార సాధించే అవకాశం ఉందన్నారు. ప్రతి మహిళ ఉన్నత చదువుకునేందుకు మరియు బాల్యవివాహాలు అరికట్టేందుకు మహిళలంద రూ విద్యార్థినిలతోపాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగేలా బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు యామిని, ఉమాదేవి,హారిత,తేజస్విని, ప్రతిభ,మౌనిక,వీరాదేవి, మీనాక్షి,కేరళ ఉపాధ్యాయు లు పైనీడైయల్, ప్రణీత దయల్ ఏంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవాలకు భక్తులతో కొక్కంటి క్రాస్ కిక్కిరిసేలా ఏర్పాట్లు

తనకల్లు, మేజర్ న్యూస్: మండలంలోని కొక్కంటి క్రాస్ – బాల సముద్రం రోడ్డులో వెలసిన శ్రీ గౌరీ సమేత జంబు లింగేశ్వర స్వామి దేవస్థానంలో మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 15,16 తేదీల్లో రెండు రోజుల పాటు మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు, పూజారులు తెలిపారు. మహ శివరాత్రి సందర్భంగా ప్రత్యేక రుద్రాభిషేకాలు, అర్చనలు, అభిషేకాలు, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో మధ్య జరుగనున్నాయి. రాత్రి భక్తుల జాగరణ కోసం హరికథ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మరుసటి రోజు సోమవారం ఉదయం 9 గంటలకు గౌరీ సమేత పరమేశ్వరుల కల్యాణోత్సవం, మధ్యాహ్నం 3 గంటలకు గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ ఉత్సవాలకు కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో గాలివీటి వెంకటరమణ నాయుడు, బాగేపల్లి చలపతి, కావడి ప్రవీణ్ కుమార్‌ల సహకారంతో విచ్చేసే భక్తులకు అన్నదానం తో పాటు తాగునీరు, పార్కింగ్, భద్రత తదితర అన్ని వసతులు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వం మేనిఫెస్టో సాక్షిగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి.. ఎస్ టి యు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మేనిఫెస్టోలో పలు హామీలు ఇవ్వడం జరిగింది.కానీ అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 2 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నిరాశే ఎదురవుతున్నది. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో ఉన్న ఈ ఆందోళనలను, అసంతృప్తిని తెలియజేయుట కొరకు సమస్యల సాధనకై ఎస్ టి యు దశలవారీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ల వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షులు ఎన్. రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు మెరుగైన పి.ఆర్.సి. ఇస్తామని నమ్మబలికి రెండున్నర సంవత్సరాలు పి.ఆర్.సి. ఆలస్యమవుతున్నా కనీసం పి.ఆర్.సి. కమిటీ కూడా వేయకపోవడం దారుణమని, సకాలంలో పి.ఆర్.సి. ఇవ్వకు000000కనీసం మధ్యంతర భృతి కూడా ప్రకటించకపోవడం సమంజసం కాదని, వెంటనే పి.ఆర్.సి. కమిటీని నియమించి, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని,గత పి.ఆర్.సి. డి.ఏ. బకాయిలు వేల కోట్లు పేరుకుపోయాయని తక్షణం వాటి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని, వెంటనే రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 2003 డి ఎస్ సి ఉపాధ్యాయులకు మెమో 57 మేరకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని,పెండింగ్ లో వున్న 4 డి.ఏ.లు వెంటనే ప్రకటించాలని,పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు అందాల్సిన పదవీ



విరమణ సౌలభ్యాలు నెలల తరబడి ఆలస్యం కాకుండా పదవీ విరమణ చేసిన మరుసటి రోజే ఉద్యోగికి పదవీ విరమణ సౌలభ్యాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సూర్యుడు,కృష్ణమూర్తి, రాజశేఖర్, ఫణి భూషణ్, సుధాకర్, పులికొండ, నాగభూషణ, రామకృష్ణ, మర్రి స్వామి, మృత్యుంజయ, మురళీకృష్ణ,గోవింద్ రెడ్డి, మల్లికార్జున, జయరాం నాయుడు, రమేష్, శ్రీనివాసులు, శివచంద్ర తిరుపాల్ నాయుడు నారాయణస్వామి,రేవన్న, నాగరాజు,వీరభద్ర,మహేశ్వర్ రెడ్డి,మోడల్ స్కూల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి రమేష్,పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పెద్దన్న గౌడ్, జయరామప్ప, ప్రభాకర్,లక్ష్మీనారాయణ, వన్నూరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఎప్‌స్టీమ్ ఫైల్ పై ప్రధాని మోడీ మౌనం వీడాలి

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా సిగ్గుతో తలదించుకునే విధంగా ఎప్ స్టీమ్ ఫైల్స్ కథనాలు బయటికి వస్తున్నాయని, ప్రధాని పేరు రావడం సిగ్గుచేటని దీనిపై ప్రధాని మోడీ మౌనం వీడాలని మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఎస్ అహ్మద్ హుస్సేన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు భారత సభ్య సమాజానికి ఎంతో అవమానకరమని, నరరూప రాక్షసులు అమాయక బాలికలను బలాత్కరించి వారి జీవితాలను నాశనం చేసి వారిరక్తాన్నితాగారు అని వార్తలు వస్తున్నాయన్నారు. ఎప్పీమ్ తో ప్రధానికి గల సంబంధాల గురించి పార్లమెంట్ అడిగిన ప్రశ్నలకు జవాబు ఇవ్వకుండా పారిపోవడం, పార్లమెంట్ లో స్పీకర్ మహిళా ఎంపీలు దాడి చేసే అవకాశం ఉన్నందున ప్రధానిని నేనే రావద్దన్నాను.. ఇంత అసమర్థమైన ప్రధాని భారత దేశ చరిత్రలో దేశం ఎప్పుడు చూడలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అష్రఫ్, మైనార్టీ పట్టణ నాయకులు షోకత్ అలీ, బాబా, ఇర్ఫాన్ భాష,కలీం భాష , తదితరులు పాల్గొన్నారు.



## ధాతలు ఆర్థిక చేయూత అందించండి

**ఓడిచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ రామాలయం, ఆంజనేయస్వామి ఆలయాల పునర్నిర్మాణానికి దాతలు ఆర్థిక చేయుతను అందించాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు. ఆలయ పునఃనిర్మాణం కోసం దాతలు విరాళాలు ప్రకటించారు. ప్రస్తుతం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నందున అవసరమైన మెటీరియల్ సమకూర్చుకునేందుకు నిధుల కొరత ఏర్పడింది. కావున విరాళాలు ప్రకటించిన దాతలు, జరుగుతు న్న ఆలయ నిర్మాణ పనులను సందర్శించి, విరాళాల మొత్తాన్ని అందజేయాలని కమిటీ సభ్యులు పిట్ట ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వరయ్య శెట్టి, బొద్దు శంకర్, బొద్దు నాగరాజు, పిన్ని నరసింహ బాబు, పిన్నినాగరాజు, రాజా అశోక్, మిట్టపల్లి నరసింహారెడ్డి, వెంగళ శెట్టి మునెప్ప, నరేష్ బాబు, అరవింద్ తదితరులు కోరారు.



## పదవీ విరమణ పొందిన కమ్యూనికేషన్ హోంగార్డుకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఘన సన్మానం

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో కమ్యూనికేషన్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన హోంగార్డ్ విశ్వనాథ్‌కు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానం జరిగింది. జిల్లా ఎస్పీ అతనిని శాలువాతో సత్కరించి, అతను అందించిన సేవలను ప్రశంసించారు. పోలీస్ శాఖలో సుమారు పద్దెనిమిది సంవత్సరాల పాటు క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించిన అతని సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో అతను చూపిన అంకితభావం, బాధ్యతాయుతమైన పని తీరు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, పదవీ విరమణ అనంతరం కూడా అతను ఆరోగ్యంగా, ఆనందంగా శేష జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ జాఫర్, ఏఆర్ఎస్ఐలు, సాటి హోంగార్డులు, పోలీసు సిబ్బంది పాల్గొని విశ్వనాథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## తిమ్మమాంబ ఉత్సవాలపై కరపత్రాలు విడుదల



**ఎన్.పి.కుంట, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో శు క్రవారం తాసిల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీవో పార్థసారథి లు తిమ్మమాంబ ఉత్సవాల కరపత్రాలు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఉత్సవాలకు ఉత్సవాలకు ఇంటింటికి కరపత్రాలు అందజేస్తూ ప్రతి ఒక్కరూ ఉత్సవాలకు పాల్గొనాలని తాసిల్దార్ దేవేందర్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి, దేవదర్శన్ రెడ్డి, టిడిపి నాయకులు మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, సొసైటీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ నాయుడు, మాజీ ఎంపీపీ పోల్ రెడ్డి, హనుమంత రెడ్డి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చాలి.. ఏఐఎస్ఎఫ్ నాయకులు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** యువగళం పాదయా త్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని వేమారెడ్డి కూడలి నందు నిరసన తెలిపారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 3,480 విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్ పోస్టులను పరిశీలించాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ యూనివర్సిటీలలో అవినీతి అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణి నిరోధించకపోతే సామాన్య మధ్యతరగతి కి చెందిన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేసి నిధులు కేటాయించాలని మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, సంతోష్, వేణు, అశోక్, విజయ్, అనిల్ , అర్జున్,గిరి, ప్రభాస్, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన 108 సిబ్బంది

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం సేవలందిస్తున్న 108 సిబ్బంది సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచడం, ఆటోమేటిక్ స్లాబ్ అప్లికేషన్ చేపట్టడం తో స్థానిక 108 సిబ్బంది గురువారం హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 108 అంబులెన్స్ సర్వీస్ లో విధులు నిర్వహిస్తున్న ఈ ఏంటి, పైలెట్లకు జీతాలు నెలకు రూ.2000 పెంచడం, ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న సిబ్బందికి ఆటోమేటిక్ అప్లికేషన్ ఈ నెల నుండి అమ లు చేయడం పట్ల వారు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. గతంలో అందుతున్న జీతాలుచాలక ఇబ్బందులు పడేవారమని. ఆపదలో ఉన్నవారికి 24 గంటలు తాము అందిస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం తమకు సాయం ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. అదనపు వేతనం, ఆటోమేటెడ్ స్లాబ్ అప్ గ్రేడేషన్ ద్వారా తమ కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని వారి సందర్భంగా తెలిపారు.




## ఘనంగా జరిగిన క్షీరాభిషేకం వేడుకలు

### ఆలయ అభివృద్ధి కమిటీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలతో పాటు క్షీరాభిషేకం ను అర్చకులు సుదర్శన చార్యులు, నాగ నరసింహ ఆచార్యులు నిర్వహించారు. అనంతరం ఏకాదశి సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి పద్మావతి అమ్మవారికి దత్తాత్రేయ స్వామి వారికి పుష్ప అలంకరణ సేవా దాతలుగా దత్త శివ, ధర్మపత్ని లక్ష్మీదేవి, కుమారుడు వంశీ దుర్గ ప్రసాద్, కుమార్తె దుర్గా భారతి, అదేవిధంగా గణేష్, ధర్మపత్ని దుర్గ భవాని, వల్లి దేవసేన, వెంకట దత్త వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ దాతల పేరిటన పూజలు, అర్చనలు నిర్వహించి, ఆలయ కమిటీ తరఫున అర్చకులు వేదమంత్రాలు, మంగళవాద్యాల నడుమ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొన్నారు.

## అప్పు కట్టలేదని... ఇంటి స్థలాన్ని ఆక్రమించేశారు

**ఇంటి పట్టాను మాకు తెలియకుండా.. వారి పేరు మీద.. మార్చేసుకున్నారు**
**జిల్లా కలెక్టర్ ,ఎస్పీ స్పందించి న్యాయం చేయాలి**
**బాధితురాలు బోనాల పోలేరమ్మ కన్నీటి పర్యంతం**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తీసుకున్న అప్పుకు వడ్డీ సక్రమంగా కడుతున్నా.. అప్పు ఇచ్చిన వ్యక్తి.. మాకు తెలియకుండా మా ఇంటి స్థలాన్ని ఆక్రమించుకొని.. తమ పేరు మీద మార్చుకొని.. మాపై దౌర్జన్యం చేస్తున్నాడని అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఏ నారాయణపురం పంచాయతీ ఇందిరమ్మ కాలనీకి చెందిన బోనాల పోలేరమ్మ కన్నీటి పర్యంతమైంది. శుక్రవారం ఆమె అనంతపురం అర్బన్ తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి... తనకు అన్యాయం జరిగిందని.. కన్నీటి పర్యంతమైంది. ఈ సందర్భంగా బోనాల పోలేరమ్మ మీడియాతో మాట్లాడుతూ నారాయణపురం పంచాయతీలో ఇందిరమ్మ కాలనీలో 2008లో తనకు అప్పటి తహసిల్దార్ సర్వే నెం. 115-4-5-6 లో రెండున్నర సెంట్ల స్థలంలో ఇంటి పట్టా మంజూరు చేశారని, మా ఇంటి ప్లాట్ నెం.654 అని, ఇంటి పట్టా ఇచ్చిన తర్వాత ఇంటి నిర్మాణం మొదలు పెట్టాము, అయితే ఆర్థిక సంస్థ లేకపోవడంతో.. ఇంటి నిర్మాణం మధ్యలోనే ఆపేశామన్నారు. ఈ క్రమంలోనే తాము కుటుంబ పోషణ కోసం స్థానికంగా ఉంటున్న వడ్డే రాముడితో 2021లో రెండున్నర లక్షల రూపాయలు ఇంటి పట్టా తనకా పెట్టి అప్పు చేశామన్నారు. అయితే అప్పటినుండి



తీసుకున్న అప్పుకు రూ.5 ల వడ్డీతో చెల్లిస్తున్నామని తెలిపారు. ఇక్కడ గ్రామంలోనే రెండు నెలల క్రితం డబ్బు ఇచ్చిన వడ్డే రాముడు అనే వ్యక్తి... మాకు రాముడు భార్య పేరు మీద మార్చారని కన్నీటి పర్యంతమైంది. ప్రస్తుతం నేను, నా కుటుంబం బాడుగ ఇళ్లల్లో ఉంటున్నామని, తమకు సొంత ఇళ్ళ స్థలం లేదని, ఇప్పుడు అప్పు కోసం తనకా పెట్టిన స్థలాన్ని కూడా... ఆక్రమించుకోవడంతో నాకు, నా పిల్లలకు సొంత ఇంటి స్థలం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీకి కు అర్జీ అందజేశానని, అయితే పోలీస్ స్టేషన్లో వడ్డే రాముడు అనే వ్యక్తి కి ప్రతినెల రూ.20,000 చెల్లించాలని తనకు తెలియజేస్తే, కడతామని అక్కడ.. పోలీస్ స్టేషన్లో వడ్డే రాముడు ఒప్పుకుని... మళ్లీ ఇంటికి వెళితే... వారి ఆదేశాలు లెక్కచేయకుండా.. ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. రెవెన్యూ అధికారులు కూడా.. తమ ఇంటి స్థలం రికార్డులు తమ ఇంటి పట్టా చూసి న్యాయం చేయాలని కోరగా... పట్టించుకోవడంలేదని... వారాల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని... తనకు న్యాయం న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని బోనాల పోలేరమ్మ బోరున విలపిస్తోంది. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్డిఓ, ఎమ్మార్వోలు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతుంది.

## మెడికల్ మాఫియాను అరికట్టాలి

**గుంతకల్ అర్బన్ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియాను అరికట్టాలని శుక్రవారం స్థానిక బీటీ పకీరప్ప భవనం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన విద్య వైద్యం ఆహారం ప్రాథమిక హక్కులను ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా వ్యాపారంగా మారి సామాన్యుల పాలిట విశేషార్పుమై వేధింపులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. స్థానిక గల్లి నుండి దేశాంతరం వరకు మెడికల్ మాఫియా ప్రజా జీవిత దోపిడీ కొనసాగిస్తున్నారని, ఇది కేవలం ప్రభుత్వాల ప్రజా హక్కుల నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. నాణ్యతలేని బోగస్మందులను ప్రజలకు అందించడం, నకిలీ మందులు, నిషేధిత మందులు విచ్చలవిడిగా మార్కెట్లో ప్రవేశపెట్టి ప్రజా ఆరోగ్యాలను ప్రమాదంలోకి నెట్టుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు డాక్టర్లతో బేరం ఆడలేని స్థితి ఏర్పడడంతో వారు చెప్పిందే రేటుగా ఆర్థికంగా హింసకు గురవుతూ చావు బ్రతుకుల మధ్య హింసను అనుభవిస్తున్నారనీ అన్నారు. డ్రగ్ కంట్రోల్ వ్యవస్థ బలోపేతం చేసిన బాధ్యులపై




చర్యలు తీసుకుని వారిని శిక్షించే అధికారం లేకపోవడం దౌర్భాగ్యం అనీ, ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల దందా చెప్పడానికి నోరు చాలదని వారిని నియంత్రించే వ్యవస్థ లేకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రి లలో అనవసరమైన ఆపరేషన్లు, రక్త పరీక్షలు, స్కానింగ్లు చేస్తూ పేద ప్రజల నుండి లక్షలకు లక్షలు వసూలు చేస్తున్నారనీ తెలిపారు. ప్రాణ భయం పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తూ ప్రజా దోపిడీకి పాల్పడుతున్నటువంటి ఇటువంటి ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకుంటూ ప్రజా రక్షణ కల్పించాల్సిన అవసరం ఈ ప్రభుత్వాలకు ఉందని ఉద్ఘాటించారు. ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ఫిబ్రవరి 14వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహిస్తున్నమన్నారు. అప్పటికీ కూడా ప్రభుత్వ చర్యలలో మార్పు లేకపోతే అన్ని వామపక్ష పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు వీరభద్ర స్వామి, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మహేష్, ఏఐటీయూసీ మండల్ నాయకులు ఈశ్వరయ్య, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మమ్మమర్రిమాను మహోత్సవాలకు తరలిరండి

### మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి పిలుపు

**తనకల్లు, మేజర్ న్యూస్:** కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు ఎన్పికుంట మండ లం గూటిబైలు గ్రామంలో మహా శివరాత్రి పురస్కరించుకుని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద తిమ్మమాంబ మహోత్సవాలు నేటి నుంచి 3 రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాలకు మండలం లోని కూటమి నాయకులు, యువకులు, మహిళలు,భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగు యువత మండలాధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తనకల్లు నుంచి కొక్కంటి క్రాస్ మీదుగా తిమ్మమ్మ మర్రిమాను వరకు ప్రత్యేక ఆర్టీసీ ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారం తో భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అలాగే ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.కావున తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చా ర్జులు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, తెలుగు మహిళ, తెలుగు రైతు, తెలుగు యువత, సింగిల్ విండో చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందు, ఉత్తన్న నాయక్, మల్లెపూల రవి, మాజీ ఎంపిటిసి రమణయ్య, వార్డు మెంబర్ దామోదర, సుంకర మురళి, విజయ్ కుమార్ దస్తగిరి, కుళ్లాయప్ప శ్రీనివాసులు, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**మడకశిర, మేజర్ న్యూస్:** పవిత్రమైన తిరుమల తిరుపతి లడ్డు లో వాడిన నెయి లో జంతువుల కొవ్వు కలిసిందని టిడిపి నాయకులు చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని సిట్ దర్యాప్తులో తేలిందని వైస్సార్సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి,జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి రంగనాథ్ తెలిపారు. ఈ సందర్భంగ్ర వారు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు కూటమి నాయకులు కల్తీ రాజకీయాలు చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు. కాబట్టి యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వర స్వామి భక్తులకు క్షమాపణ చెప్పాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వారు డిమాండ్ చేస్తున్నామన్నారు. హెరిటేజ్ లో అమ్ముతున్నటువంటి పాలు పెరుగులోనే పాలు లేకుండా పెరుగు తయారు చేస్తున్నటువంటి వాస్తవాలు ఈ రోజు బయటికి రావడం జరిగిందని, హెరిటేజ్ కంపెనీకి లక్షల్లో జరిమాన వేయడం చూస్తుంటే ఒక ముఖ్యమంత్రి హెరిటేజ్ కంపెనీలలో నే కల్తీ జరుగుతుందంటే ఈ రాష్ట్ర ప్రజల ఆలోచించాలన్నారు.వాటిని పక్కదో పట్టించడానికి గత వైసిపి ప్రభుత్వం కల్తీ చేసిందని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కేరళ లాంటి కొన్ని రాష్ట్రాలలో ఈ హెరిటేజ్ సంబంధించినటువంటి పాలు గాని పెరుగులు గాని అమ్మకూడదని బ్యాన్ చేసినటువంటి సందర్భాల్లో మనం చూస్తున్నామన్నారు. ఇలాంటి వాళ్ళు తిరుమల తిరుపతి లడ్డుపై ఆరోపణలు చేస్తున్నారంటే అది వైసిపి ప్రభుత్వం పై కల్తీ చేసినారని అంటుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. చంద్రబాబు చేసే తప్పులు ఎదుటివారిపైన నిందలు మోపడం చంద్రబాబుకు ఆనవాయితీ అని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. మీరు నిజాయితీగా లేక పక్కవారిపైన ఆపాదించడం ఎంతవరకు సమంజసం అన్నారు. వెంకటేశ్వర స్వామితో మీరు పెట్టుకుంటున్నారు తస్మాత్ జాగ్రత్త ప్రజాక్షేత్రంలో మీరు కొట్టుకుపోతారని ఈ సందర్భంగా వారు తెలిపారు.



# పోక్సో చట్టం, బాల్య వివాహాలపై అవగాహన...

టూ టౌన్ సిఐ రెడ్డప్ప

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో టూ టౌన్ సిఐ రెడ్డప్ప పోక్సోచట్టము, బాల్యవివాహాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రెడ్డప్ప మాట్లాడుతూ ధర్మవరం సబ్‌డివిజన్ శక్తి టీమ్--1, తరపున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోక్సో చట్టం, దాని శిక్షలు, బాల్య వివాహాలు, వాటి చట్టపరమైన పరిణామాలు, ఈవ్ టీజింగ్, అలాగే 18 సంవత్సరాలలోపు వయస్సులో ప్రేమ సంబంధాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా వివిధ రకాల చట్టాలపై అవగాహనను విద్యార్థులను ఉద్దేశించి స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని, క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని వారు తెలిపారు. అలాగే చదువుపై అధిక ఒత్తిడి తీసుకోకూడదని, ఏవిధమైన అవివేకపూరిత చర్యలకు పాల్పడవద్దని తెలిపారు. ఆసక్తితో చదువుతూ మంచి భవిష్యత్తు కోసం లక్ష్యంపై దృష్టి పెట్టాలని వారు తెలిపారు. ఏదైనా అసౌకర్యకరమైన ఘటనలు జరిగితే వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు పారిపోయే (ఎలోప్‌మెంట్) కేసుల వల్ల ఎదురయ్యే తీవ్రమైన సమస్యల గురించి కూడా వివరించడం జరిగిందన్నారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్ ప్రాముఖ్యతను తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయానికి 100/112, బాల్య వివాహాల సమాచారానికి చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ నేరాల కోసం 1930 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సెల్‌ఫోన్లను దుర్వినియోగం చేయకుండా, సైబర్ భద్రత పాటించాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తదుపరి పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ బాలికలకు ప్రత్యేకమైన చట్టం ఉందని, ఆ చట్టం ద్వారా అందరికీ మంచి భద్రత కలుగుతుందని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థినీలు అందరూ కూడా చక్కటి చదువును కొనసాగించాలని తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంతో ముందడుగు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.





## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన

మండల అధ్యక్షులు చక్రవర్తి (చక్రి)

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా పర్యటన కి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ ని గుత్తి లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి దుశ్శాలు వాతో ఘనంగా సత్కరించిన హిందూపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చక్రవర్తి (చక్రి ) ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల, లక్ష్యంతో విద్యార్థులు ముందుకు వెళ్లాలి

కళాశాల కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి పట్టుదల, లక్ష్యంతో చదువులో ముందుకు వెళితే బంగారు భవిష్యత్తు లభిస్తుందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కాలేజ్ డే తో పాటు సరస్వతీ పూజలు విద్యార్థుల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండి వేణుగోపాల్ తో పాటు దాసరి వెంకటేశులు (చిట్టి), పళ్లెం వేణుగోపాల్ హాజరైనారు. తొలుత విద్యార్థుల చేత సరస్వతీ పూజను నిర్వహించారు. తదుపరి కాలేజ్ డే సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఇష్టపడి కష్టపడి చదివినప్పుడే చదువులో మంచి గుర్తింపుతో పాటు మీ భవిష్యత్తు కూడా ఎంతో మంచిగా ముందుకు వెళుతుందని తెలిపారు. ఇప్పటికే ఈ కళాశాల విద్య, క్రీడలు, వివిధ రకాల పోటీలలో చదువుతోపాటు ముందంజలో ఉందని తెలిపారు. ఎంతోమంది దాతలు కళాశాలకు సహాయ సహకారాలను అందిస్తూ దాతలుగా తమ దాతృత్వమును చాటుకోవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. నేటి సమాజంలో దొంగిలించబడనిది చదువు మాత్రమేనని తెలిపారు. ఈ చదువుతోనే మంచి ఉద్యోగం తో పాటు తల్లిదండ్రులకు కూడా సంతోషాన్ని ఇస్తుంది అని తెలిపారు. చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తు అంధకారంగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థిని తల్లిదండ్రుల యొక్క కష్టాన్ని తెలుసుకొని చదువు విషయంలో అందరికంటే ముందుగా ఉన్నప్పుడే తగ్గ ఫలితం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులను, చదువులు నేర్పిన గురువులను ఎప్పుడూ మరవరాదని తెలిపారు. చదువు విషయంలో ప్రతిరోజు చదివితేనే పరీక్ష ఫలితాలలో మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ వనిత వాణి కళాశాల యొక్క ప్రగతి వివరాలను తెలియజేశారు. అనంతరం దాత దాసరి వెంకటేశులు (చిట్టి) ప్రతి సంవత్సరము నగదుగా ఇచ్చే 21 వేల రూపాయలను గత సంవత్సరం మార్చిలో ఇంటర్మీడియట్లో మంచి ప్రతిభ ఘనపరిచిన (ఏడు గ్రూపులకు) ప్రథమ నగదు బహుమతిగా 2000రూపాయలు, ద్వితీయ తెచ్చుకున్న విద్యార్థులకు ఒక వెయ్యి రూపాయలు నగదు బహుమతులను అందజేశారు. ఈ నగదు బహుమతి కేవలం మిమ్ములను ఉత్సాహపరిచేందుకు మాత్రమేనని, మరింత ముందడుగు వేయాల్సిన బాధ్యత మీ అందరి మీద ఉందని తెలిపారు. తదుపరి విద్యార్థినీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వనిత వాణి తో పాటు అధ్యాపకులు, అధ్యాపకు రాళ్లు, తల్లిదండ్రులు, కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# వడ్డెర్లకు చట్టసభల్లో స్థానం కల్పించాలి

రాష్ట్ర వడ్డెర సంఘం నాయకుల విన్నపం

**హిందూపురం మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల జనాభాతో టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి అండగా నిలిచిన వడ్డెర కులానికి చట్టసభల్లో స్థానాలు కల్పించాలని రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో ని సీఎం చాంబర్ లో ముఖ్యమంత్రిని కలిసి నాయకులు, 2024 ఎన్నికల్లో కూటమి పొత్తు వల్ల వడ్డెర్లకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించలేక పోయామని తెలిపారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డెర్లకు శాసనమండలిలో స్థానాలు కల్పిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చారు అని ముఖ్యమంత్రి దృష్టికి



తీసుకెళ్లారు. రానున్న శాసనమండలి, రాజ్యసభ స్థానాల్లో వడ్డెర్లకు అవకాశం కల్పించి కులానికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ల మురళి, హిందూపురం పార్లమెంట్ టీడీపీ మాజీ అధ్యక్షుడు వద్దే అంజినప్ప, వడ్డెర హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ల వెంకట్, బండారు సాంబశివరావు, వేముల దుర్గారావు, బెల్లంకొండ శ్రీనివాస్, దళవయి వెంకటనారాయణ, గుంజి మదన్ మోహన్, దేవళ్ల శ్రీనివాస్, తమ్మిశెట్టి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు

మనోహర్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా యూరియా కొరత నెలకొని ఉన్న రాష్ట్ర రైతాంగ సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున యూరియా దిగుమతి చేపట్టిందని. రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా అవసరమైన రైతులందరికీ సక్రమంగా అందించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. రైతాంగ అవసరాల నిమిత్తం మండల పరిధిలోని గుంజేపల్లి రైతు సేవా కేంద్రానికి ప్రభుత్వం మంజూరు చేసిన యూరియా స్టాక్ ను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ సభ్యులు రేపూరి లక్ష్మీదేవితో కలిసి మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటసాగుకు అత్యంత ప్రాధాన్యమైన యూరియా సకాలంలో అందక పలు రాష్ట్రాల రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించడం జరిగిందని, గతంలో సైతం మన రాష్ట్రంలోనూ యూరియా నిమిత్తం రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరిగిందన్నారు. వ్యాపారులు యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులకు ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని రైతులు యూరియా నిమిత్తం ఎటువంటి ఇబ్బందులకు గురి కాకూడదని ఆలోచ నతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో గల సంబం ధాల ద్వారా రాష్ట్ర రైతాంగ అవసరాల మేరా యూరియాను దిగుమతి చేసుకోవడం జరిగిందన్నారు. రైతులకు యూరియా అవసరమైన సమయంలో కృత్రిమ కొరత కారణంగా రైతులు అదనపుభారానికి గురికావడం జరుగుతోందని, ఈ పరిస్థితి నివారించడానికి రైతులపై అదనపు వారం పడకూడదని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేపట్టడం జరిగిందని తెలిపారు.రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామాల రైతులకు ప్రణాళిక బద్ధంగా యూరియా అందించేలా చర్యలు తీసుకో వాలని ఈ సందర్భం గా అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## పాఠశాల ముందు సి సి రోడ్డు ను ఏర్పాటు చేయండి



**హిందూపురం మేజర్ న్యూస్:** - స్థానిక పట్టణంలోని శ్రీ విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం శుక్రవారం హిందూపురం మున్సిపల్ కమిషనర్, చైర్మన్ ను కలిసి నింకంపల్లి రోడ్డు నుండి శ్రీ విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల ముందు భాగంలో సిసి రోడ్డు ఏర్పాటు చేయమని కోరుతూ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఈ రోడ్డు వలన సప్తగిరి కళాశాలకు వెళ్ళు విద్యార్థులకు మా పాఠశాలకు వచ్చు విద్యార్థులకు, చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు ఇక్కడ సి సి రోడ్డు లేనందున వర్షాకాలం లో ప్రజలు ఇళ్లకు వెళ్లి రావడానికి, మా పాఠశాలకు విద్యార్థులు పోషకులు వచ్చి వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నది కాబట్టి దయచేసి ఈ రోడ్డును వీలైనంత తొందరగా నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాఘవేంద్ర, ప్రబంధకారిణి సభ్యులు సత్యనారాయణ గుప్తా,రత్నయ్య , దేవాంగం శంకరప్ప,కరే రమేష్ , బాలాజీ, నాగరాజు పాల్గొన్నారు. అని పాఠశాల ప్రధానాచార్యులు ఆనంద్ కుమార్ తెలియజేశారు.



## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో నూతన కమిషనర్ జస్వంత్ రావు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కార్మికుల సమస్యల పరిష్కారానికి... ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని... నగరపాలక సంస్థ నూతన కమిషనర్ జస్వంత్ రావు తెలియజేశారు. ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు ఆధ్వర్యంలో మహిళా కార్మికులు, ఉద్యోగులు గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావును పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అజయ్ బాబు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే యూనియన్ ప్రధాన లక్ష్యమని... కార్యాలయానికి ఎల్లప్పుడూ నిబద్ధతతో పనిచేస్తూ అధికార యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు దీనిపై స్పందించిన కమిషనర్ జశ్వంత్ రావు మాట్లాడుతూ కార్మిక సంక్షేమమే తన ధ్యేయమని ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్మికులు కూడా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం కమిషనర్‌ను అసోసియేషన్ నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సి తిరుపాలు, జిల్లా ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్, ట్రెజరర్ ఎం ఓబులేసు, నాయకులు వెంకట నరసయ్య, వెంకటేష్, శశి క్రాంతి, మహిళా విభాగం నుండి రాజమ్మ, ఓబులమ్మ ,సరళమ్మ, మేరీ పద్మ, రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మీ భూముల హక్కులపై జాగ్రత

**కంప్యూటర్ ఆపరేటర్ మాయాజాలం**
**రైతుల భూముల రికార్డులు మాయం**
**గుంటిపల్లి రైతులు ఫిర్యాదు**
**కంప్యూటర్ ఆపరేటర్ సాయి ప్రభును నిలదీసిన తహసీల్దాం**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ మాయాజాలంతో రైతుల భూములు రికార్డులు నుండి రాత్రికి రాత్రే మాయం అవుతున్నాయి. నిజమైన రైతులు మేల్కొనేలోపే రెవిన్యూ శాఖ సిబ్బంది సహకారంతో భూములు ఒన్ బి అడంగల్ లో మార్పులు చేర్పులు చేసి క్రయావిక్రయాలు జరుగుతున్నాయి అంటూ రైతులు తహసీల్దార్ మధుసూదన్ నాయక్ వద్ద తమ గోడును వెళ్ళబోసుకున్నారు. రెవిన్యూ శాఖ కంప్యూటర్ ఆపరేటర్ సాయి ప్రభు తీరుపై రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. ఇందుకు సంబదించిన రైతులు తెలిపిన వివరాలు మేరకు గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ పరిధిలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన నరేష్ అయన కుటుంబ సభ్యులు పేరుతో సర్వే నెంబర్ 624 /3వ లేటర్ లో విస్తీణం 1 ఎకరా 98 సెంట్లు భూమి ఆర్డీఓ కోర్టులో వివాదంలో ఉన్నట్లు ఇటీవల ఆర్డీఓ కోర్టు ఉత్తర్వులు కూడా రైతు నరేష్ కుటుంబానికి అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు బాధితుడు నరేష్ విలేకరులకు తెలిపారు. అయితే వివాదంలో ఉన్న భూమిని రెవిన్యూ అధికారులు ఒన్ బి అడంగల్ ఓల్డ్ లో పెట్టినట్లు రైతు నరేష్ పేర్కొన్నారు. అయితే వివాదంలో ఉన్న సర్వే నెంబర్ 624/3 వ లేటర్ విస్తీర్ణం 1 ఎకరా 98 సెంట్లు భూమిని ఒన్ బి అడంగల్ ఓల్డ్ లో ఉన్న భూమిని ఈ నెల 10వ తేదీన స్థానిక రెవిన్యూ కార్యాలయం పనిచేస్తున్న సాయి అనే కంప్యూటర్ ఆపరేటర్ సదరు భూమికి ఉన్న ఒన్ బి అడంగల్ ఓల్డ్ నుండి డిజిటల్ కీ తొలగించినట్లు బాధితులు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. దీంతో 11వ తేదీ మా భూమి ఇతరుల పేరుతో సబ్ రిజిస్టర్ కార్యాలయం రిజిస్టేషన్ చేశారాని ఇందుకు ఎవరూ బాధ్యత వహిస్తారు అంటూ తహసీల్దార్ మధుసూదన్ నాయక్ ను కంప్యూటర్ ఆపరేటర్ సాయిని రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు నీలదీశారు. దీంతో తహసీల్దార్ దీంతో తహసీల్దార్ సమక్షంలో కంప్యూటర్ ఆపరేటర్ సాయి ప్రభును విచారించారు. నాకు సమాచారం ఇవ్వకుండా మీరు ఎందుకు గుంటిపల్లి భూమికి డిజిటల్ కీ తొలగించారు అంటూ తహసీల్దార్ కంప్యూటర్ ఆపరేటర్ సాయి ప్రశ్నించారు మీరు ఇక్కడ నుండి బదిలీ చేయించుకొని వెళ్లాల్లని లేకుంటే శెలవు పెట్టి పోవాలని కంప్యూటర్ ఆపరేటర్ కు సూచించారు అలాగే బాధితులకు న్యాయం చేస్తామని సదరు భూమిని యధావిధిగా గతంలో ఉన్నట్లే ఒన్ బి అడంగల్ ఓల్డ్ లో పెడతామని తహసీల్దార్ హామీ ఇచ్చారు దీంతో బాధితులు తెలుగుదేశం పార్టీ నాయకులు శాంతించి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా ఇదే భూమికి సంబదించిన మరోవర్గం వారు సాయంత్రం తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి సదరు గుంటిపల్లి భూమికి సంబదించిన రికార్డులు తహసీల్దార్ చూపించి ఈ భూమి మాకు సర్వహక్కులు ఉన్నాయని ఇందులో రెవిన్యూ ఉద్యోగాల పాత్ర ఏమాత్రం లేదని తమ భూమి రికార్డులు మేరకే ఇతరులకు విక్రయించనట్లు తహసీల్దార్ వివరించారు. దీనిపై తహసీల్దార్ స్పందిస్తూ రెండు వర్గాలకు సంబందించిన రికార్డులను పరిశీలించి ఆర్డీఓకు నివేదిక పంపించి ఆర్డీఓ అనుమతులు మేరకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మధుసూదన్ నాయక్ హామీ ఇచ్చారు.





## 17 న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: యూటీఎఫ్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రణభేరి 2.0 పిలుస్తుంది, అనే జీపు జాత కార్యక్రమం స్థానిక నార్త్ ప్రైమరీ స్కూల్ లో నిర్వహించడం జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ జెండాను ఊపి జీపు జాతను. ఉరవకొండ లో ప్రారంభించి, కళ్యాణదుర్గం మండలానికి చేరుకున్న సందర్భంగా,ఆయన మాట్లాడుతూ రణభేరి 2.0 లో భాగంగా రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు మంత్రులందరికీ ఫిబ్రవరి 1 నుంచి మెమరాండం ఇవ్వడం జరిగిందని, ఫిబ్రవరి 17న ఛలో విజయవాడ జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ మాట్లాడుతూ పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించాలి అని ఐ ఆర్ 29% ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగుల ఆర్థిక డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మూడు సంవత్సరాలు గడుస్తున్నా పిఆర్సి కమిషన్ ఛైర్మన్ ను నియమించకపోవడం బాధాకరమని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య రాష్ట్ర కౌన్సిలర్ గోవిందరాజులు లింగమయ్య మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే ప్రకటించాలి అని, ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ రీయంబర్స్మెంట్ తో పాటు ఈఎస్ఐ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు సిపిఎస్ ను రద్దు చేయాలని అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారము పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

### జిల్లా కలెక్టర్ కు వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణదేవరాయ, జేఎన్టీయూ విశ్వవిద్యాలయం, వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్సీ ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కు శుక్రవారం ఆయన చాంబర్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మందల రమేష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఉన్నత చదువులు ఉన్నారు ఎస్సీ, ఎస్టీలు చదువుకున్న నిరుద్యోగులు ఉపాధి లేక అత్యంత దుర్భర పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్నారని, అనేక బ్యాక్లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి, ముఖ్యంగా శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ లలో , వివిధ శాఖలలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ త్వరలో బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ కు కసరత్తు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ నాయకులు నాయకులు గోపాల్,మహాలింగ, రవికుమార్, రామాంజినేయులు, ఎసన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేద ఇంటెక్ కంపెనీ ముందు ఏఐటీయుసి, సిఐటీయు ఆధ్వర్యంలో ఆందోళన


**చనిపోయిన కార్మికుని కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్**
**వేద ఇంటెక్ కంపెనీ ముందు టెంట్ వేసి వంటావార్పు**
**కార్మికుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఉద్యమం ఉధృతం**



**చిలమత్తూరు మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ ముద్ద పల్లి గ్రామం వద్ద ఉన్న వేద ఇంటెక్ కంపెనీలో కార్మికుడిగా పని చేస్తున్న గోరంట్ల మండలం బూదిలి పంచాయితీ, కాగానపల్లి గ్రామానికి చెందిన చాకలి రమేష్ నిన్నటి రోజున సమ్మె సందర్భంగా ఫ్యాక్టరీ సెలవు ప్రకటించినప్పటికీ పదిమందిని పనిచేయటానికి రమ్మని వేద ఇంటెక్ కంపెనీ యాజమాన్యం పిలిచి కార్మికుడు విధి నిర్వహణలో భాగంగా తన టు వీలర్ వెహికల్ నందు వస్తుండగా పాపిరెడ్డి పల్లి గ్రామం వద్ద ప్రమాదంలో మరణించడం జరిగింది. అయితే కంపెనీ వారు ఉదయం ఆరు గంటలకే రమ్మని ఓటి ఉందని చెప్పగా కార్మికుడు కంపెనీ వద్దకు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది ఈ ప్రమాదానికి యాజమాన్యం బాధ్యత వహించాలని కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐటియుసి, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చనిపోయిన రమేష్ భార్య లత, సంవత్సరం చంటి బిడ్డ, కుటుంబ సభ్యులు సాయినాథ్, తండ్రి కిష్టప్ప, తల్లి గంగలమ్మ, అన్న సాయినాథ్, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కోడూరు రామచంద్ర, సిఐటియు మండల కో కన్వీనర్ బీవీ.వెంకటేష్, సిపిఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోవింద్ రెడ్డి, లేపాక్షి సిపిఐ మండల కార్యదర్శి గౌతమ్, వైయస్ఆర్సీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మధురేపల్లి రమేష్ ,మృతుని బంధువులు వెంకటరాముడు, శ్రీనివాసులు, ఆదినారాయణ, రామకృష్ణ, రంగప్ప, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## నామకరణం మహోత్సవం వేడుకకు హాజరైన వైసిపి నాయకులు..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం గోవిందాపురం గొల్లహట్టి గ్రామనికి చెందిన ఎంపీటీసీ జయరాం మనవరాలు పల్లవి శ్రీనాథ్ కుమార్తె మౌల్య శ్రీ,నామకరణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవ వేడుకకు ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి నాయకులు హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.కార్యక్రమమానికి హాజరైన వైసీపీ నాయకులు పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి జేఎన్,నాగభూషణ్ రెడ్డి,మండల కన్వీనర్ రామిరెడ్డి,మండల జనరల్ సెక్రటరీ నరేష్ రెడ్డి, టౌన్ జనరల్ సెక్రటరీ బాలకృష్ణారెడ్డి,టౌన్ కార్యదర్శి,నాగభూషణ్ రెడ్డి,పవన్,నంజీరెడ్డి తదితరులు.

## ఘనంగా డాక్టర్ బి ఎస్ రావు

# మెమోరియల్ స్పోర్ట్స్ మీట్...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా గుంతకల్లు మండల రెవెన్యూ శాఖ అధికారి ఏ బి ఎస్ వి బి శ్రీనివాస్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో స్పోర్ట్స్ వల్ల ఉపయోగాలు మానవ జీవితానికి పునాది లాంటివని, మానవ జీవితంలో గెలుపు ఓటమిని కూడా ఒకే లాగా చూడాలి అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో గుంతకల్లు మండల విద్యా శాఖాధికారులు ఎం. మస్తాన్ రావు, ఎన్. సుబ్బారాయుడు





మాట్లాడుతూ.. విద్యతో పాటు ఆట పాటలు ఎల్లప్పుడు మానసిక ఒత్తిడిని తగ్గించి, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడుతాయని పునరుద్ఘాటించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జిల్లా ఏజీఎం కె . సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ చైతన్య పాఠశాలల్లో చదువు మాత్రమే బోధించడం కాదు పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మానసిక ఒత్తిడి అడ్డంకి రాకూడదని, విద్య క్యాలెండర్లో ఆట పోటీలకు కూడా పెద్ద పీట వేయడం జరిగిందని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, ట్రోఫీ లను అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు శ్రీ చైతన్య పాఠశాలల ప్రిన్సిపల్స్ ఈరేష్ బాబు, పురుషోత్తం, నారాయణ స్వామి, విశ్వనాథ్, సమీనాఖాన్, కోఆర్డినేటర్స్ నాగభూషణం, సబితా, పూజ, పాఠశాలల డీన్స్, వ్యాయామ ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దామోదర సంజీవయ్య విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానించిన మాల మహానాడు నాయకులు



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మృతి వనం నందు దళిత నాయకులు ఏ నారాయణప్ప మరియు జోగేంద్ర, కెంచప్ప, చెన్నప్ప, చెట్నడుకు మహాలింగప్ప లను మాల మహానాడు తాలూకా ఉపాధ్యక్షుడు జయరామప్ప, ఉపాధ్యాయుడు మాల మహానాడు నాయకులు ఆర్ తిప్పేస్వామి ఆహ్వాన కరపత్రాలను వారికి అందించి గౌరవప్రదంగా ఆహ్వానించినారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలోని నేడు జరగబోవు దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దళిత నాయకులు దామోదర సంజీవయ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అలానే మండలంలోని దళిత సోదరులు మాల సోదరులతో కలిసి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మడకశిర పట్టణంలోని నూతన ఆర్డిఓ కార్యాలయం ముంబాగాన నిర్వహించుటకు మాల మహానాడు నియోజకవర్గ కమిటీ సభ్యులు నిర్ణయించినారు. ఈ విషయం దళిత నాయకులకు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## జీవో 77 ను వెంటనే రద్దు చేయాలి .

### ఏఐఎస్ఎఫ్ డిమాండ్



**హిందూపురం మేజర్ న్యూస్:** – స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ పీజీ విద్యార్థుల విద్యా హక్కులను దెబ్బతీసే జీవో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ జీవో అమలు అదనపు ఆర్థిక భారం, విద్యా ప్రమాణాల పతనానికి దారితీస్తోందని, అదేవిధంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల సమస్యలను మరింత తీవ్రతరం చేస్తోందని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో 3480 ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీల భర్తీ తక్షణం చేయాలని, బోధనా సిబ్బంది లోటు వల్ల పీజీ విద్య, పరిశోధనలు ప్రభావితమవుతున్నాయని డిమాండ్ చేశారు.ప్రైవేట్ యూనివర్సిటీల్లో అవినీతి, అధిక ఫీజులు, అక్రమ ప్రవేశాలను కఠినంగా అరికట్టాలని సూచించారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు నిధులు, మౌలిక సదుపాయాలు కల్పించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు దినేష్, గిరీష్, అర్జున్ ,గౌరీ శంకర్ ,తేజ ,అజయ్, వంశీ ,మోహన్, విజయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వద్రపాలెం లో వైస్సార్సీపీ వార్డ్ కమిటీ నిర్మాణ కార్యక్రమం

### హాజరైన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప. నాయకులు.

**మడకశిర మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరాలక్కప్ప ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పట్టణ పరిధిలోని వద్రపాలెం లో వార్డ్ కమిటీ సమావేశాన్ని స్థానిక వైస్సార్సీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వద్రపాలెం వార్డ్ కు సంబంధించిన వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలకు వారు కమిటీల యొక్క ప్రాధాన్యతను గురించి కమిటీ నియామకాలను



త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మడకశిర పట్టణ పరిశీలకులు రవిశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి,, కౌన్సిలర్ అన్సర్ ఖాన్, పట్టణ కన్వీనర్ సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ తనయుడు, కోఆప్షన్ నెంబర్ ఫక్రుద్దీన్, జయరాజ్,తాలూకా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ, పట్టణ వైస్ ప్రెసిడెంట్ గోపి, సోషల్ మీడియా కోకన్వీనర్ నగేష్, పట్టణ కార్యదర్శి రఘు, పట్టణ మహిళా కార్యదర్శి అంజలి, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు ఎస్ బాబు, పట్టణ వైసిపి నాయకులు వసీం, పట్టణ కార్యదర్శి జబివుల్ల, పట్టణ నాలుగు వార్డుల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ





**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని టీవీఎస్ షోరూం ఎదురుగా వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి సంస్కృతంలో తొలి ఇతిహాసమైన రామాయణాన్ని రచించిన ఆదికవి. వేధాంత అర్థాలను గ్రహించి రామాయణ కావ్యాన్ని రచించినాడు. ఈయన బ్రహ్మర్షిగా కీర్తించబడే వాల్మీకి. భావితరాలకు ఆదర్శం మహర్షి వాల్మీకి అని పేర్కొన్నారు. హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా త్వరలోనే వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షుడు వెంకటరమణప్ప, ఆకుల సూర్యనారాయణ, ఆదినారాయణప్ప, వైటిపి శ్రీనివాసులు, లోకేష్, నరసింహులు, ఎన్.బి.కె. రాజు, టిడిపి పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ రాఘవేంద్ర, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ బేవనహళ్లి ఆనంద్, టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు శివ శంకర్, టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, దేమకేతపల్లి అంజనప్ప, టీడీపీ నాయకులు రంగారెడ్డి, గోపి, లింగప్ప, హనుమంతు, మురుగేష్, జనసేన నాయకులు, ఉమేష్, నిమ్మకాయల రాము, కొల్లకుంట శేఖర్, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు స్మశాన వాటికల కోసం స్థలాలు కేటాయించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో గ్రామాలలో ఎస్సీ ,ఎస్టీలకు ప్రత్యేక స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్, జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ను శుక్రవారం ఆయన చాంబర్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 563 గ్రామాలలో ఎస్సీ,ఎస్టీలకు స్మశానాలకు స్థలాలు కేటాయించాలని.... గతంలో జాయింట్ కలెక్టర్ గా ఉన్న బన్వర్ లాల్ నుండి ప్రస్తుత జాయింట్ కలెక్టర్ వరకు .. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అర్జీలు ఇస్తూనే ఉన్నామని తెలిపారు .ఉమ్మడి జిల్లాలో 1075 గ్రామాలలో 190 రోజులు గ్రామ కమిటీలు వేసేటప్పుడు స్మశాన వాటికల స్థలాల కోసం అర్జీలు అందజేశామని తెలిపారు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో 282 గ్రామాలకు స్మశానాలకు స్థలాలు కేటాయించారనీ,అనంతపురం జిల్లాలో ఇంకా 408 గ్రామాలకు స్మశానాలకు స్థలాలు కేటాయించాలని కోరారు. మూడు నెలలకొక సారి వారోత్సవ కార్యక్రమంగా తీసుకుంటే ఎస్సీ, ఎస్టి స్మశానాల స్థలాల సమస్య అవుతుందని వారు జాయింట్ కలెక్టర్ తో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దబ్బల శ్రీరాములు , ఎన్ ఎన్. కుంట సూరి,సప్లయర్ శివ, జ్యోతి , జెసి శేఖర్, శ్రీకాంత్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ ఫార్మా మాఫియా పై 14న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు

### గోడపత్రికల ఆవిష్కరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి .నారాయణస్వామి పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మెడికల్ ఫార్మా మాఫియా ఆగడాలను అరికట్టాలని.. ఈనెల 14న సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న.. ఆందోళనలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోనీ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో రాష్ట్ర వ్యాప్తంగా గోడ పత్రికలను సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బోగస్ మందుల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయను, ఇతర దేశాలలో దశాబ్దం క్రితమే నిషేధించిన ఔషధాలను కొనుగోలు చేసి వాటిని తెలుగు రాష్ట్రాలకు తీసుకువచ్చి నిలువల పేరుతో డ్రగ్స్ కంట్రోల్ విభాగం నుంచి అనుమతులు పొంది ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నడుస్తున్నారని ధ్వజమెత్తారు. చిన్న పిల్లలకు సంబంధించిన ఒక నిషేధిత టానిక్ మార్కెట్లో విస్తృతంగా విక్రయం అవుతున్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ డ్రగ్స్ యంత్రాంగం సంవత్సరానికి సుమారు రూ. 1000 కోట్ల వరకు లంచాల రూపంలో ఈ బోగస్ మాఫియా తయారీదారుల పంపిణీదారుల నుండి స్వీకరిస్తున్నట్లు ప్రాథమిక అంచనాలు



ఉన్నాయన్నారు. ఈ అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకుపోవడంతోనే ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 60000 మందుల దుకాణాలు కొనసాగుతున్నాయని అందులో బీఫార్మసీ ఎం ఫార్మసీ వంటి అర్హతలు కలిగిన వ్యక్తుల ఎంతమంది ఉన్నారో స్పష్టత లేదన్నారు. ఒకవైపు 30000 మంది అర్హత కలిగిన వారు లేరని మరోవైపు 30000 మంది భోగ సర్టిఫికెట్లతో అనహర్వుల మందులు విక్రయాలు నిర్వహిస్తున్నారు అన్నారు. ఫార్మసీ చదివిన యువత భవిష్యత్తు ఏమిటని ఆయన ప్రశ్నించారు ఇప్పటివరకు సుమారు నాలుగువేల బోగస్ సర్టిఫికెట్లను రద్దు చేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు మందుల విక్రయంలో నాణ్యత పరిమాణాలు పాటించకపోవడం అవగాహన లేని వ్యక్తులతో విక్రయాలు నిర్వహించడం ప్రజా ఆరోగ్యానికి తీవ్ర ముప్పు అని హెచ్చరించారు. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున ,కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, టి నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, రాజేష్ గౌడ్, రమేష్ ,నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, జిల్లా సమితి సభ్యులు అల్లిపిర ,ఎల్లుట్ల నారాయణస్వామి, సంగప్ప, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతోనే... బాల్య వివాహాలకు అడ్డుకట్టు


## ఐసిడిఎస్ సిడిపిఓ డా బిఎన్ శ్రీదేవి, ఎంపీడీవో రవి ప్రసాద్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాల్య వివాహాల నియంత్రణ కేవలం ఐసిడిఎస్ కు సంబంధించినదే. అనే విధంగా భావించడం భావ్యం కాదని, అన్ని శాఖలు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తే బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం సులువేనని ఐసిడిఎస్ సిడిపిఓ డా బిఎన్ శ్రీదేవి సూచించారు. ఐసిడిఎస్, జిల్లా బాలల పరిరక్షణ సమితి సంయుక్త సారథ్యంలో సిడిపిఓ డా బిఎన్ శ్రీదేవి, ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తో కలిసి శుక్రవారం బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న మూడు మాసాల్లో గ్రామస్థాయి నుంచి బాల్య వివాహాలు జరగకుండా ప్రజల్లో విస్తృత చైతన్యం కలిగించాలని, నిందితులపై తీసుకునే కఠిన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల చిన్న వయసులోనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రజలకు తెలపాలన్నారు. నిర్దేశిత వయస్సు 18 ఏళ్లలోపు ఆడపిల్లలు, 21 ఏళ్ల లోపు



మగపిల్లలు పెళ్లిళ్లు చేసుకోవాలని గుర్తు చేశారు. బాల్య వివాహాలు చేసినా, అలాంటివి ప్రోత్సహించినా చట్టరీత్యా చర్యలు తప్పవని, అలాంటి వారికి రెండేళ్లు జైలు శిక్ష, 1లక్ష రూపాయల జరిమానా, లేదంటే రెండు విధించబడతాయని తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100, 112, ఉమెన్ హెల్ప్ లైన్ 181 కు సమాచారం ఇవ్వాలని గుర్తు చేశారు. అంతకుమునుపు ఎంపీడీవో రవి ప్రసాద్ కలిసి సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఐసిడిఎస్ కార్యాలయం నుంచి సూపర్వైజర్లు, అంగన్వాడీలు కలిసి మల్లేశ్వర సినిమా వరకు వెహికల్ క్యాంపిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది ధన శేఖర్, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదలను ప్రకటించిన బ్లెండర్స్ ప్రైడ్




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : భారతదేశపు ప్రీమియం విస్కీ విభాగంలో నాయకునిగా ఉన్న బ్లెండర్స్ ప్రైడ్, బ్లెండర్స్ ప్రైడ్ జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదలను గర్వంగా ప్రకటించింది. ఒక నిజమైన, విలక్షణమైన అనుభవాన్ని సృష్టించడానికి ఆకర్షణీయమైన నలుపు రంగు అందాన్ని దిగ్గజపు బ్లెండర్స్ ప్రైడ్ బ్లెండ్ తో కలిపిన లిమిటెడ్ ఎడిషన్ ఇది. పెర్నాడ్ రికార్డ్ ఇండియా సి ఎం ఓ దేబాశ్రీ దాస్ గుప్తా మాట్లాడుతూ... పాన్ ఇండియా విడుదల కోసం ప్రణాళిక చేయబడిన, బ్లెండర్స్ ప్రైడ్ జెనిత్ బ్లాక్ ఎడిషన్ ప్రస్తుతం ప్రత్యేకమైన స్టోర్స్ లో మాత్రమే లభిస్తోందన్నారు.

# 108 అంబులెన్స్ ఉద్యోగులకు ఊరట




కనేకల్లు, మేజర్ న్యూస్ : ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈఎంటి మరియు పైలెట్ లకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పటికే ఉన్న ఉద్యోగి యొక్క జీతం కు అదనంగా ఉద్యోగికి నెలకు 2000 రూపాయలను పెంచడంతో పాటు ఐదు నుండి పది సంవత్సరాల పాటు సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అందించారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు ఈ.యం.టి మరియు పైలెట్లు అందరూ ఆనందం వ్యక్తపరిచారు. ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడం తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్లో ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-138 సిఐటియు అనుబంధం ఉద్యోగ సంఘం సీఎం చంద్రబాబు నాయుడుకి మరియు భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పాంప్లేట్ లను విధులు నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేము చేస్తున్న విధినిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకువస్తామని 108 వాహన సిబ్బంది తెలిపారు.

# అమ్మ ఆశీస్సులతో అక్షర సేవ

## పాఠశాల అభివృద్ధికి నెల జీతం రూ.40వేలు అందజేసిన ఏఆర్ కానిస్టేబుల్ మారుతీ ప్రసాద్



శెట్టూరు, మేజర్ న్యూస్ : మాకొడికి శెట్టూరు మండలం తాను పుట్టి పెరిగిన ఊరిపై మమకా రాన్ని, చదువు నేర్పిన బడిపై కృతజ్ఞతను చాటుకున్నారు. మాకొడికి గ్రామానికి చెందిన ఎం మారుతి ప్రసాద్. ప్రస్తుతం అనంతపురం ఎస్పీ ఆఫీసులో ఏఆర్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న ఆయన, తన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం తన ఒక నెల జీతం రూ.40, 000లు విరాళంగా అందజేస్తానని ప్రకటించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మాతృమూర్తి స్ఫూర్తితో ముందడుగు మారుతి ప్రసాద్ మాతృమూర్తి రత్నమ్మ గతంలో మాకొడికి గ్రామ సర్పంచ్గా సేవాలందించారు. అమ్మ ఆశీస్సులు, ఆమె నేర్పిన సేవా గుణమే నన్ను ఉన్నత చదువులు చదివించి, శుక్రవారం పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించేలా చేశాయ అని మారుతి ప్రసాద్ ఈ సందర్భంగా భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. తన తల్లి సర్పంచ్గా గ్రామానికి చేసిన సేవలను కొనసాగిస్తూ, ఇప్పుడు తాను కూడా గ్రామ అభివృద్ధిలో భాగస్వామి కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

# మహాశివరాత్రి పంచలింగాల దర్శనంకు ఏర్పాట్లు



కనేకల్, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కనేకల్ పట్టణంలో ఉన్న పంచలింగాల దేవాలయాలను దర్శించుకుని ఆ మహా శివుని ఆశీస్సులు భక్తులు పొందాలని, ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఆదివారం రోజున భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశముస్నందున ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రాలైన బస్టాండ్ సమీపంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి, ముల్లా వీధిలో ఉన్న శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయం, చిన్నప్ప రెడ్డి ఇంటిదగ్గర శ్రీ గరళనాథ స్వామి దేవాలయం, పాత కూరగాయల మార్కెట్ దగ్గర శ్రీ స్వయంభేశ్వర స్వామి దేవాలయం. దిగు గిరి మగాడిలో గల శ్రీ పాతాళేశ్వర స్వామి దేవాలయం, ఈ పంచలింగాల దర్శనం మహాశివరాత్రి రోజున అత్యంత పవిత్రమైన విశిష్టమైనదిగా భావించబడుతుంది. తెల్లవారుజామున నుంచే గంగా జలాల అభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు అన్ని ఆలయాల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు సేవా కార్యక్రమాలు, దర్శన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పంచలింగాల దర్శనం చేసి ఆధ్యాత్మికను పొందాలని ఆ మహా శివుని ఆశీస్సులు మహాశివరాత్రిని పండు గను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# 12 మంది జూదరులు అరెస్ట్..

## -16,800 నగదు స్వాధీనం.



కుందుర్పి మేజర్ న్యూస్ మండల పరిధిలోని వద్దేపాళ్యెం గ్రామశివారులో పేకాట ఆడుతున్న సమాచారాన్ని అందుకున్న ఎస్సై మహేష్ తన సిబ్బంది తో పేకాట స్థావరంపై దాడి చేసి 12 మంది పేకాట రాయుడులను అరెస్టు చేసి వారి నుండి 16,800 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

# అవగాహనతోనే బాల్యవివాహాల నివారణ సాధ్యం

## తహసిల్దార్ నరేష్ కుమార్, సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : చిన్నారుల భవిష్యత్తు కోసం బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహనతోనే సాధ్యమని అధికారులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ నరేష్ కుమార్, సర్పంచ్ మోనాలిసా, ఏఎస్ఐ రమేష్, సామాజిక వేత్త, అంబేద్కర్ అవార్డు గ్రహీత బెంజిమెన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీదేవి, తహసిల్దార్ నరేష్ కుమార్, సర్పంచ్ మోనాలిసా మాట్లాడుతూ గ్రామంలో బాల్యవివాహాలను అరికట్టడమే లక్ష్యంగా గ్రామస్థాయి నుంచి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల వలన బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. చట్టపరంగా బాల్యవివాహాలు నేరమని అటువంటి ఘటనలు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు పిల్లల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని, సమాజం కలిసి పనిచేస్తే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు అవగాహన పత్రాలు పంపిణీ చేసి బాల్యవివాహాల దుష్పరిణామాలపై వివరించారు. అనంతరం బాల్యవివాహాల వద్దు చదివే ముద్దు అని సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి వాహనాన్ని ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల్లో మైక్ ద్వారా బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు షేక్ హసీనా, రబియా, వీఆర్వోలు భరత్, మారెన్న, సచివాలయ మహిళా పోలీసులు పద్మావతి, నాగేశ్వరి, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బాలరాజు, నరసింహ నాయక్, అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ గుండె వైఫల్యం పరమాణు ఆధారం పై అవగాహన



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజీలో కెరీర్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం మానవ గుండె వైఫల్యం, పరమాణు ఆధారం అన్న అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారని ప్రిన్సిపాల్ డాక్టర్ సి . సరిత ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఐ ఐ ఎస్ బెంగుళూరు కు చెందిన ప్రొఫెసర్ రవి సుందరేశన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రవి సుందరేశన్ మాట్లాడుతూ, గుండె వైఫల్యం అంటే ఏమిటి, గుండె వైఫల్యం రకాలు, జీవనశైలి మార్పులతో రోజువారీ మార్పులలో గుండె వైఫల్యాన్ని ఎలా నివారించాలో తెలిపారు.. గుండె వ్యాధులను అధిగమించడానికి యోగా శారీరక దృఢత్వం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించి, వారు తమ విద్యతో పాటు ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీడీసీ కన్వీనర్ డా. కె.పి. వెంకటేశ్వరరావు, సభ్యులు డాక్టర్ శాంతి, డాక్టర్ కె శారద, శివ ప్రసాద్ రెడ్డి, జైను బేగం, సురేంద్ర, బి . యోగేశ్వర్, జీవశాస్త్ర విభాగ అధ్యాపకులు సాయి రామలింగ రెడ్డి, మాధవి, లలిత, అధ్యాపకులు, అరీఫ్ భాష, డాక్టర్ రసూల్, జి. రేష్మా, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన కళాశాల ప్రెసిడెంట్ పి.వి. రమణారెడ్డి, సెక్రటరీ కె. నిర్మలమ్మ, కరెస్పాండెంట్ రెడ్డి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు జిల్లాలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ పర్యటన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ శనివారం అనంతపురం జిల్లాలో పర్యటిస్తారని జిల్లా ఎస్టీ వెల్ఫేర్ అధికారి యం. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శనివారం ఉదయం 10 గంటలకు నగరంలోని ఆదర్శనగర్ లో ఉన్న మారెమ్మ ఆలయాన్ని దర్శించుకుంటారని, 11 గంటలకు ముదిగుబ్బ తాండ ఆత్మకూరు మండలంలో పర్యటించి గిరిజనుల సమస్యలను, స్థితిగతులను అడిగి తెలుసుకుంటారన్నారు. అనంతరం అనంతపురం రూరల్ మండలం సేవాలాల్ కాలనీలో ఎస్టీ కమిషన్ సభ్యులు పర్యటిస్తారని, మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో జిల్లా అధికారులు, గిరిజన సంఘాలు, గిరిజనులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. అనంతరం అక్కడ నుండి గుత్తికి బయలుదేరి... సేవాగడ్ లో జరుగుతున్న... సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా కమిషన్ సభ్యులు పాల్గొంటారని శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లాలోని గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పార్టీ కోసం కష్టపడ్డాం... పదవులలో న్యాయం చేయండి ..

### - టిడిపి రాష్ట్ర అధ్యక్షులకు తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి రాంబాబు వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి చాలా కష్టపడ్డామని..2019 నుంచి అప్పటి వైసిపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు బెదరకుండా పార్టీకి పని చేశామని... టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యానికి గురవుతున్నామని.. న్యాయం చేయాలని.. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శిరిశాల రాంబాబు మాట్లాడుతూ... నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ లో ఏమైనా సమస్యలు ఉంటే కేంద్ర కార్యాలయంకు వచ్చి విన్నవించుకోవాలని మంత్రి నారా లోకేష్ సూచన మేరకు ఇక్కడకు రావడం జరిగిందని అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తనకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

### - మడకశిర యూటీఎఫ్.

మడకశిర, మేజర్ న్యూస్: పి ఆర్ సి అమలుకై "యుటిఎఫ్ రణభేరి-2.0" పిలుస్తుంది రా కదలిరా అనే కార్యక్రమంలో భాగంగా యూటీఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహిస్తున్న "చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని ప్రాథమికోన్నత పాఠశాల వద్ద శుక్రవారం యూటీఫ్ నాయకుల సమావేశమై రణభేరి-2.0 సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కే. భూతన్న, జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే 12 వ పిఆర్సి కమిటీ వేసి కమిషన్ చైర్మన్ ను నియమించాలన్నారు. 29% ఐ ఆర్ ను ప్రకటించాలన్నారు. పెండింగ్ లో ఉన్న డీ ఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయ,




పెన్షనర్స్ కు అరియర్స్ చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలని అదేవిధంగా హెల్త్ కార్డ్ ఌ మెడికల్ రీయంబర్స్మెంట్ అమలు చేయాలన్నారు. సీపీస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలనే డిమాండ్లతో ఈ నెల 17 విజయవాడ లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించు "చలో సెక్రటరీయేట్ కార్యక్రమాన్ని యుటిఎఫ్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాలింగప్ప, మడకశిర తాలూక్షసమన్వయకర్త మూడ్ల గిరియప్ప,నాయకులు ఎల్లప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ సభ్యులు పర్యటనను జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నేడు జిల్లా పర్యటనకు రానున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ పర్యటనను విజయవంతం చేయాలనిగిరిజన ప్రజా సంక్షేమ సంఘం (జిపిఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సమస్యలపై గిరిజన సంఘాలతో మధ్యాహ్నం మూడు గంటలకు రివ్యూ సమావేశం ఉంటుందని, జిల్లాల్లో ఉన్న ఉద్యోగ సమస్యలు,మహిళల సమస్యలు చర్చించడం జరుగుతుందని, ,ప్రతి ఒక్క గిరిజన ముద్దు బిడ్డలు వచ్చి కార్యక్రమానికి జయప్రదం చేయాలని కోరారు.

## టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ఎస్సై వలి భాష



### ప్రథమ బహుమతి దాత కేఎన్ఎం శివకుమార్ 25 వేలు

### ద్వితీయ బహుమానదాత అజ్జన కట్టే ఫ్యామిలీ 15 వేలు

అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 13: మండల పరిధిలోని హలుకూరు క్రికెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈనెల 13 శుక్రవారం నుండి ఈనెల 15 వ తేదీ వరకు టోర్నమెంట్ ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. అలుకూరు గ్రామంలోని స్థలం జడ్పీహెచ్ఎస్ స్కూల్ అల్కూరు ఆవరణం నందు టోర్నమెంట్కు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై ఎస్ కే వలీ భాష చేతుల మీదగా అలుకూరు క్రికెట్ యూత్ అసోసియేషన్ సభ్యుల నేతృత్వంలో ఘనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడి పోటీలో గెలుపోటములు సర్వసాధారణమని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సాఫీగా అందరూ కలిసిమెలసి స్నేహభావంతో క్రీడల్లో పాల్గొనాలని ఎస్సై ఎస్ కే వలీ భాష సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్



నిర్వహణ కోసం దాతలు మొదటి బహుమానం కేఎన్ఎం శివకుమార్ 25 వేలు, అర్జున్ కట్టే ఫ్యామిలీ వారి నుండి 15 వేలు, భోజనం దాతలు బోడప గారి మహేంద్ర, టీ షర్టు దాతలు శివకుమార్ మాజీ ఎంపిటిసి, నాగరాజు మాజీ డీలర్, శ్రీనివాస్ మాజీ డీలర్, మైక్ సెట్ దాతలు ఫిరంగి నాయక గారి ప్రభాకర్, షీల్డ్ దాతలు బంగే గౌడ మంజు మరియు సతీష్, కిట్టు దాతలు వివేక్, షామియానా దాతలు ఉద్దప్ప గారి హనుమంతరాయ మరియు దివాకర్, గ్రౌండ్ క్లీనింగ్ సహాయకులు శంకర్ మరియు ఎస్ చిదా అలానే కమిటీ ఆర్గనైజర్స్ కిషోర్, గురుపాద, సాగర్, నాగరాజు, ఓంకార్ వీరి చేతుల మీదుగా టోర్నమెంట్ను ప్రారంభించారు. అలానే పోటీల్లో పాల్గొనే వాళ్లు ప్రతి జట్టుకు ప్రవేశ రుసుము 1001 రూపాయలు చెల్లించాలి, ఒక జట్టులో ఆడిన ఆటగాడు మరొక చెట్టుతో ఆడకూడదు, ప్రతి జట్టు క్రీడాకారులకు భోజనం అవకాశం ఉంటుందన్నారు, అంపైర్ తీర్మానమే అంతిమ తీర్మానం, గొడవ చేసుకునే జట్టును టోర్నీ నుండి బహిష్కరించబడును, త్రోబోలింగ్ అవకాశం లేదు, ఐకానిక్ ప్లేయర్స్ లకు ఇతర జట్టులో ఆడే అవకాశం లేదు, ప్రతి మ్యాచ్ కు మ్యాచ్ ఆఫ్ ద మాన్ ద సిరిసివ్వబడును ఈ ఈ నిబంధనలను కచ్చితంగా పాటించి రాలని వారు తెలిపారు. ఈ టోర్నమెంట్కు సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు హలుకూరు క్రికెట్ యూత్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.

## చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎంపీ

### హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శారదా



కుందుర్పి (మేజర్ న్యూస్) : మండలపరిధిలోని మాయదార్లపల్లి గ్రామానికి చెందిన శారదాను మాజీ ఎంపీ రంగయ్య శుక్రవారం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక సన్ రైజ్ హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న మాయదార్లపల్లి నివాసి,9వ వార్డు మెంబర్ శారదాను కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త,మాజీ ఎంపీ తలారిరంగయ్య పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. ఆయనతో పాటు వైసీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు,ప్రధానకార్యదర్శి ఈరన్న,నాయకులు అజయ్ బాబు,వీరేష్, నాగభూషన్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ యువతికి అండగా ఆరా ఇగ్నైట్స్ ట్రస్ట్

### పోలీస్ కల సాకారం దిశగా రూ.64 వేల ఆర్థిక సహాయం



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: తల్లిదండ్రులను కోల్పోయిన ఓ యువతి పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగేందుకు ఆరా ఇగ్నైట్స్ సేవా ట్రస్ట్ అండగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులతో శిక్షణ పొందలేకపోతున్న ఆమెకు శుక్రవారం రూ.64,000ల ఆర్థిక సహాయం అందజేసింది. కళ్యాణ దుర్గం ప్రాంతానికి చెందిన యువతి గతంలో ఐదు మార్కుల తేడాతో కానిస్టేబుల్ ఉద్యోగాన్ని కోల్పోయింది. మెరుగైన శిక్షణతో విజయం సాధించగలననే నమ్మకంతో ఉన్నప్పటికీ, పరిస్థితుల వలన కోచింగ్‌కు దూరమైంది. ఈ విషయం తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు ఆమె పరిస్థితిని పరిశీలించి సహాయం చేయాలని నిర్ణయించారు. కాకినాడలోని ప్రముఖ పోలీసు శిక్షణా కేంద్రంలో ఆరు నెలల కోచింగ్‌కు అవసరమైన శిక్షణ ఫీజు రూ.28,000, వసతి ఖర్చు రూ.36,000 మొత్తంగా రూ.64,000లను నేరుగా శిక్షణా కేంద్రం పేరుమీద చెక్కు ద్వారా అందజేశారు. ఫిబ్రవరి 16న ఆమె కాకినాడకు వెళ్లనుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జగదీష్ పాల్గొని ట్రస్ట్ సేవలను అభినందించారు. ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి, అధ్యక్షుడు లోకేష్, సహాధ్యక్షుడు డా.రాజేష్, ప్రధాన కార్యదర్శి డా.సాయి సరన్, కోశాధికారి రాఘవేంద్ర గుప్త తదితరులు పాల్గొన్నారు. యువతిని ఖాకీ యూనిఫాంలో చూడటమే తమ లక్ష్యమని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఆమె విజయం మరెంతో మంది పేద విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సర్వోదయ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ నిర్వహణ..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో గల సర్వోదయ జూనియర్ కళాశాల యందు ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోదయ జూనియర్ కళాశాల నిర్వాహకులు మరియు యాజమాన్యం ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్,రాధా,మరియు మడకశిర పట్టణ కన్వీనర్ నాగరాజులు విచ్చేశారు. వీరిరువురికి కళాశాల యాజమాన్యం సన్మానాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్వోదయ జూనియర్ కళాశాల చైర్మన్,వీరభద్రప్ప, కరస్పాం డెంట్, ఆదినారాయణ, అడ్మినిస్ట్రేషన్,ఆఫీసర్, దివిత్,కళాశాల ప్రిన్సిపల్, కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## చిగతూర్పి పంచాయతీలో భూ రీసర్వే కార్యక్రమం

గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం చిగతూర్పి గ్రామపంచాయతీ నందు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ రీసర్వే కార్యక్రమం లో గుడిబండ తహసిల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని రైతులు భూ భూ రీసర్వే సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పొలాల్లో హద్దులు వంటి లేని పక్షంలో సర్వే చేసి హద్దులకు సర్వే అధికారులచే హద్దు చూపిస్తారు భూ రీసర్వ్ ద్వారా రైతు పట్టాదారులు భూమికి సంబంధించిన సమస్య కోసం భూ రీ సర్వే ద్వారా పరిష్కారిస్తారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుడిబండ రెవిన్యూ సిబ్బంది తహసిల్దార్ శ్రీధర్ డిప్యూటీ తహసిల్దార్ రాంగోపాల్ రెడ్డి వీఆర్వోలు సర్వే అధికారులు చిగతూర్పి సర్పంచ్ శివరుద్రమ్మ మరియు చిగతూర్పి సంగీత అనుబంధ కమిటీ సభ్యుడు కృష్ణమూర్తి ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ హనుమంతరాయప్ప గ్రామ పెద్దలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో అంజిన ప్పకు స్నేహితుల సన్మానం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండల ఎంపీడీఓగా అంజినప్ప శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అంజన్నప్పకు చిన్ననాటి స్నేహితులు ( క్లాస్ మేట్స్) పూలమాలలు వేసి దృశ్శాలు కప్పి సన్మానించారు. స్నేహితులు మాట్లాడుతూ నల్లమాడ జడ్పీ హెచ్ఎస్ విద్యనభ్యసించామని పేర్కొన్నారు. ఎంపీడీవో అంజనప్ప చదువులో చురుకైన విద్యార్థి అని కొనియాడారు. పదవ తరగతి వరకు నల్లమాడ, ఇంటర్ కదిరి ప్రభుత్వ కళాశాల, డిగ్రీ ప్రభుత్వ ఎస్వీఎస్ఎన్ కళాశాల, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎస్కే యూనివర్సిటీలో చదివినట్లు తెలిపారు. ఎంపీడీవో చిన్నప్ప 2005లో తలుపులలో ఎగ్జిక్యూటివ్ అధికారిగా, 2017 గోరంట్లలో డిప్యూటీ ఎంపీడీవోగా, 2022 కదిరి, 2025లో ఓడీసీ లో డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తూ ప్రస్తుతం నల్లమాడ ఎంపీడీవో (ఎఫ్ఏసి) బాధ్యతలు చేపట్టడం తమకెంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గౌస్ బాషా, కనుముక్కల లక్ష్మన్న , ఏవన్ చంద్రశేఖర్ రెడ్డి, గంగాధర్, రంగా రెడ్డి, పద్మనాభరెడ్డి, మసకవంకపల్లి మాజీ సర్పంచ్ సూర్య నారాయణ, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణ బాధలు తాళలేక వ్యక్తి బలవన్మరణం



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని దేవళం బజారులో నివాసముంటున్న వోలేటి వినయ్ కుమార్ (31) రుణ బాధలు తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను వృత్తిరీత్యా వివాహాది శుభకార్యాలకు ఫ్లవర్ డెకరేషన్ చేసుకుంటూ జీవనం సాగించేవారు. తన వ్యక్తిగత అవసరాల కోసం ఇతరుల వద్ద అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక అధిక భారంతో మనస్థాపం చెంది బుధవారం రాత్రి 7 గంటలకు ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య పవిత్ర పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఫైనాన్స్ వారి ఒత్తిడి ఏమైనా ఉందా? అనే కోణంలో విచారణ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

# ఆలోచనకు సృజనాత్మకత తోడైతే వ్యర్థం ఉండదు

### తల్లిదండ్రుల ఆలోచన అద్భుతం  బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమంలో చైర్మన్, కమిషనర్



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** ఆలోచనకు సృజనాత్మకత తోడైతే ఇంట్లో ప్రతి పనికిరాని వ్యర్థాలను పనికి వచ్చే విధంగా మలచడానికి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున లు అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ హై స్కూల్ ఆవరణంలో పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ సృజనాత్మక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఇంట్లో లభించే వ్యర్థాల నుంచి మంచి వస్తువులను సిద్ధం చేసి వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. 120 మంది తాగి పడేసిన వాటర్ బాటిల్స్, కొబ్బరి చిప్పలు, న్యూస్ పేపర్, అట్టలు తదితర వస్తువులతో మంచి ఆకర్షణీయమైన వస్తువులను సిద్ధం చేసి ప్రదర్శించారు. ప్రతి ఒక్క వస్తువుని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ విద్యార్థుల తల్లిదండ్రుల సృజనాత్మకతను అభినందించారు. ఇందులో బంపర్ బహుమతి షాహినా, ప్రథమ బహుమతి ఆసియా అల్మాస్, ద్వితీయ బహుమతి జకీయ బాను, తృతీయ బహుమతి స్వప్న లను ఎంపిక చేసి వీరికి మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్ రాధా ల చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ లు మాట్లాడుతూ, ఆలోచనతో ముందుకెళ్తే అద్భుతాలు సాధించడానికి సాధ్యమవుతుందని, చిన్న ఆలోచన పెద్ద మార్పుకు నాంది అవుతుందన్న సత్యాన్ని పాంచజన్య పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు నిరూపించారని అన్నారు. విద్యార్థులను విద్యతో ప్రోత్సహిస్తూ... వారి తల్లిదండ్రుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి పాఠశాల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇంట్లో పనికిరాని వస్తువులుగా భావించే అనేక వస్తువులను సృజనాత్మక ఆలోచనతో ఉపయోగకరమైన వస్తువులు గా మార్చవచ్చు అన్నారు. ప్లాస్టిక్ సీసాలతో మొక్కల కుండీలు, పాత వార్తా పత్రికల తో అలంకరణ వస్తువులు, పాడైన చెక్క ముక్కలతో పుస్తక ర్యాక్ లు, ఇలా ప్రతి వస్తువుకి కొత్త రూపం ఇవ్వవచ్చు అన్నారు. దీంతో పాటు ఇంట్లో ఉండే మహిళలు మరింత సృజనాత్మకతతో ఆలోచన చేసి కూరగాయల వ్యర్థాలతో ఎరువులను సిద్ధం చేసి వారి ఇంటి ఆవరణంలోనే ఆకుకూరలు పండించుకునే విధంగా ఆలోచన చేయాలన్నారు. ఇలా చేస్తే వ్యర్థాలను మరింత తగ్గించడానికి అవకాశం సాధ్యమవుతుందన్నారు. ఇది కేవలం వ్యర్థాలను తగ్గించడమే కాదు పిల్లల్లో సృజనాత్మకత, బాధ్యతా భావం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడానికి సాధ్యమవుతుంది అన్నారు. పాఠశాల యాజమాన్యం నిర్వహించినా ఈ కార్యక్రమం సమాజానికి మంచి సందేశం ఇస్తుంది అని కొనియాడారు. ఈ విధమైన కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తును మెరుగుపరచడమే కాకుండా కుటుంబాల్లో ఆలోచన విధానాన్ని మారుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నందకుమార్, హెచ్ఎం గాయిత్రి, ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# పేదరికం పేరుతో పెళ్లి ఇక కుదరదు, చట్టం ముందు అందరూ సమానమే!

### సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** కళ్యాణదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గిరిజన బాలుర పాఠశాలలో సరస్వతి పూజా కార్యక్రమం సందర్భంగా పాఠశాల లో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీప్రసన్న బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం గురించి మాట్లాడుతూ సమాజాన్ని వెనికిలాగుతున్న బాల్యవివాహాల నిర్మూలన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందడుగు వేస్తుంది. బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ



చేపడుతుంది. బాలికల భవిష్యత్తును చీకటిలోకి నెట్టే ఈ దురాచారం పై అధికారులు పోలీస్ శాఖ మహిళా సంఘాలు సమన్వయంతో చర్యలు ముమ్మరం చేపడుతున్నారు. బాల్య వివాహాల నిరోధానికి దేశవ్యాప్తంగా అమలులో ఉన్న ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006, ప్రకారం 18 సంవత్సరాలు లోపు,21 సంవత్సరం లోపు బాలుడి వివాహం నేరంగా పరిగణించబడుతుంది. ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ సమాచారం అందిన వెంటనే వివాహాలను అడ్డుకోవడంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ దురాచారానికి నిబంధనలు ఒకటే సరిపోవు, కుటుంబాల మనస్తత్వంలో మార్పులు అవసరం, వీటిని అరికట్టాలంటే సమాజమంతా ముందుకు రావాలి. బాలిక చదువుకుంటే కుటుంబం ఎదుగుతుంది, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్న సందేశం గ్రామాల్లో బలంగా వినిపించాలి. బాల్య వివాహాలు నిర్వహించే తల్లిదండ్రులు, మధ్యవర్తులు, పూజారులపై కేసులు నమోదు చేసి శిక్షలు విధించే చర్యలు తీసుకురావాలి. గ్రామాల్లో అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, అందరూ కలిసి గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలి. అనుమానాస్పదంగా జరిగే వివాహాలపై 1098 ద్వారా ఫిర్యాదులు చేయాలి. ప్రతి మండలంలో బాలల సంరక్షణ కమిటీలను చురుకుగా పని చేయించే దిశగా చర్యలు తీసుకోవాలి. బాల్య వివాహాల నివారణగా విద్య కీలకమైనదని ప్రభుత్వం ప్రజల కు అవగాహన కలిగించాలి. బాలికలు పాఠశాలలు విడిచి పెట్టే శాతాన్ని తగ్గించేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. బాలికలు ఉన్నత విద్య వరకు చదివేల ఆర్థిక ప్రోత్సాహాలు కల్పించాలి. వివాహాల నిర్మూలన ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు అది సమాజపు బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలి అని కార్యక్రమంలో విద్యార్థులకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ బృందం, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

### విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్

**అనంతపురం టౌన్, :** ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా వారంలో ప్రతి గల మంగళ శుక్రవారాల్లో కరెంట్లోల్ల జనబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ తెలిపారు. శుక్రవారం అనంతనగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 150 రోజులు పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి గ్రామ, వార్డ్ డివిజన్ స్థాయిలో విద్యుత్ శాఖ అధికారులు పర్యటిస్తారని, ఎక్కడ విద్యుత్ స్తంభాలకు వైర్లకు లోపాలు లేకుండా వాటిని రీప్లేస్ చేస్తారన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని అవసరమైతే మరిన్ని రోజులు పొడిగిస్తామని ఎస్ ఈ శేషాద్రి శేఖర్ తెలిపారు.

